కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 09, జులై 2026 16 పేజీలు



ఫెర్టిలైజర్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ గరిమా అగర్వాల్

2వ పేజీలో...



2 లో..

భూభారతికి టెక్నికల్ షాక్..

రిజిస్ట్రేషన్లకు బ్రేక్ !..

పది రోజులుగా సర్వర్ డౌన్..

కార్యాలయాల వద్ద రైతుల పడిగాపులు..

రోజుకు 4 నుంచి 5 లావాదేవీలు జరిగే చోట శూన్యం..

పెండింగ్‌లో వందలాది ఫైళ్లు

ముత్తారం, ప్రభాతవార్త:

భూభారతి పోర్టల్‌కు సాంకేతిక షాక్ తగిలింది. గత పది రోజులుగా ఈ పోర్టల్ సాంకేతిక లోపాలతో సతమతమవుతుండటంతో భూముల రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్ల ప్రక్రియకు పూర్తిగా బ్రేక్ పడింది. సర్వర్ పూర్తిగా డౌన్ కావడం వల్ల జిల్లావ్యాప్తంగా ఉన్న తహసీల్దార్ కార్యాలయాల్లో భూ లావాదేవీలు స్తంభించిపోయాయి. దీనివల్ల క్రయవిక్రయదారులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రైతాంగం తీవ్రమైన ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. అత్యవసరాల కోసం, కుటుంబ అవసరాల కోసం భూములు అమ్ముకోవాలని చూస్తున్న వారికి, కొనుగోలుదారులకు ఈ సర్వర్ సమస్య పెద్ద ఇబ్బందిగా మారింది.



2 లో..

ఇందిరమ్మ ఇండ్లను 100 శాతం

గ్రౌండ్ చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

జగిత్యాల జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 100 శాతం గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రతి క్లస్టర్ అధికారి తన పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా బేస్మెంట్ వరకు పనులు జరిగేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లలో గృహప్రవేశాలు త్వరగా నిర్వహించి, తుది దశ (ఫైనల్ స్టేజ్) జియో ట్యాగింగ్, క్యాప్చరింగ్ ప్రక్రియను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని సూచించారు.ప్రధాన కార్యాలయం నుంచి అందిన గుడిసె నివాసితుల జాబితా ఆధారంగా ఇంటింటి సర్వేను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారుల వివరాలను కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని అధికారులను ఆదేశించారు.నిర్మాణ పనులు ప్రారంభించని లేదా



భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

-ఆర్ అండ్ ఆర్ భూసేకరణ కమిషనర్ శివకుమార్

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త

జిల్లాలో వివిధ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్ అండ్ ఆర్ (రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్) భూ సేకరణ కమిషనర్ కే. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు.బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో



2 లో..

జిల్లాలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనుల పురోగతిపై రెవెన్యూ, ఇరిగేషన్, భూ సేకరణ విభాగం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

భూభారతికి టెక్నికల్ షాక్.. రిజిస్ట్రేషన్లకు బ్రేక్ !..

మొదటి పేజీ తరువాయి..

ఆఫీసుల చుట్టూ రైతుల ప్రదక్షిణలు.. చేతులెత్తేస్తున్న సిబ్బంది సాధారణంగా ప్రతి తహసీల్దార్ కార్యాలయ పరిధిలో రోజుకు సగటున 4 నుంచి 5 భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు నిరంతరాయంగా జరుగుతుంటాయి. కానీ గత పది రోజులుగా సర్వర్ అసలు ఓపెన్ కాకపోవడం, సిగ్నల్స్ అందకపోవడంతో ఆ ప్రక్రియ అంతా శూన్యంగా మారింది. దీంతో వందలాది రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో పడిపోయాయి. ఇటు మీసేవ కేంద్రాలలో కూడా స్లాట్ బుకింగ్ కాకపోవడం, చలాన్లు కట్టేందుకు వీలుపడకపోవడంతో క్రయవిక్రయదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సర్వర్ ఎప్పుడు వస్తుందో, పోర్టల్ ఎప్పుడు యథావిధిగా పనిచేస్తుందో తెలియక క్షేత్రస్థాయిలో ఉన్న తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది కూడా చేతులెత్తేస్తున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు సరైన సమాధానం చెప్పలేక సిబ్బంది సైతం గందరగోళానికి గురవుతున్నారు. ఉదయాన్నే ఆశతో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుంటున్న రైతులు, సాయంత్రం ఆఫీస్ సమయం ముగిసేవరకు సర్వర్ వస్తుందేమోనని ఎదురుచూసి, చివరకు నిరాశతో వెనుతిరుగుతున్నారు. ఐటీ విభాగంపై ఒత్తిడి.. తక్షణ చర్యలకు డిమాండ్ అంతర్గత సాంకేతిక లోపాలే ఈ సర్వర్ మొరాయింపునకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఐటీ విభాగం ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సర్వర్ లోపాలను శాశ్వతంగా సరిచేసి భూ లావాదేవీలు సజావుగా సాగేలా చూడాలని ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం: తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి భూభారతి పోర్టల్ సర్వర్ డౌన్ అవ్వడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులపై ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి వివరణ ఇచ్చారు. పోర్టల్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యల వల్లే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సేవలకు తాత్కాలికంగా అంతరాయం కలిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఐటీ బృందం సర్వర్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేసిందని తెలిపారు. సాంకేతిక లోపాలు పూర్తిగా తొలగిపోగానే, ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకుని వేచి ఉన్న వారందరికీ ప్రాధాన్యత ఇచ్చి, ఎక్కడా ఆలస్యం కాకుండా వెంటనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అప్పటివరకు ప్రజలు, రైతులు ఓపికతో ఉండి అధికారులకు సహకరించాలని కోరారు.

ఇందిరమ్మ ఇండ్లను 100 శాతం గ్రౌండ్ చేయాలి

మొదటి పేజీ తరువాయి..

ఇల్లు నిర్మించేందుకు ఆసక్తి లేని లబ్ధిదారుల ప్రతిపాదనలను వెంటనే రద్దు (క్యాన్సిలేషన్) కోసం పంపించాలని తెలిపారు.అలాగే ఇందిరమ్మ గృహాల రెండో విడత (ఫేజ్2) మంజూరు ప్రక్రియకు సంబంధించిన ప్రతిపాదనలను పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో సమన్వయంతో పని చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.10860 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 9058 మార్క్అవుట్, 1215 బేస్మెంట్, 748 గోడల వరకు , 4233 స్లాబ్ లెవెల్, 1746 ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాయని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డి.ఆర్.డి.వో రఘువరన్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, హౌసింగ్ డి ఈ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడివోలు, క్లస్టర్ ఇంచార్జి లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

సమీక్షలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిడ్ మానేరు, గౌరవెల్లి రిజర్వాయర్ కాలువలు, కాకతీయ కాలువ, కాలేశ్వరం ప్రాజెక్టు, కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్, మానేరు రివర్‌ఫ్రంట్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనుల పురోగతిపై కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత మేర భూ సేకరణ పూర్తయింది.. ఎంత పెండింగ్‌లో ఉంది.. వివిధ అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్‌తో పాటు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, పునరావాసం (ఆర్ అండ్ ఆర్) వంటి అంశాలను ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసిత రైతులు, ప్రజలకు నిబంధనల ప్రకారం తక్షణమే పరిహారం అందించడంతో పాటు పునరావాస చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు. భూ సేకరణలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా జాప్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరగా పరిష్కరించి భూ సేకరణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనులను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఎలాంటి జాప్యం జరగకుండా పకడ్బందీ కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించి, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ, భూ సేకరణ విభాగం ఇన్‌చార్జి ఎస్.డి.సి. స్వామి, ఆర్డీవోలు షర్మిల, జలకుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్ రావు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు...

మైనారిటీ మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయం

భూపాలపల్లిలో 200 మంది కి ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ... భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి, ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట వేస్తోందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్‌లో తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కింద ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి



ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ... నియోజకవర్గం నుంచి దరఖాస్తు చేసుకున్న 275 మంది మైనారిటీ మహిళల్లో 200 మందికి మిషన్లు అందజేశామని, మిగిలిన వారికీ త్వరలోనే అందిస్తామని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి సాధించి, కుటుంబానికి ఆర్థిక ఆసరాగా నిలవాలన్నారు. రంజాన్ పండుగ తోఫాతో పాటు, నియోజకవర్గంలోని 50 మసీదుల నిర్మాణానికి ఒక్కొక్క దానికి రూ.30 వేల చొప్పున నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో అద్దె భవనంలో ఉన్న మైనారిటీ గురుకులాన్ని పాత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి మార్చామని, ప్రస్తుతం అక్కడ 402 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...అర్హులైన ప్రతి మైనారిటీ మహిళకు ప్రభుత్వ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. అందిస్తున్న ఈ కుట్టు మిషన్లను మహిళలు ఒక సాధనంగా మల్చుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. మైనారిటీ వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్ కుట్టు మిషన్ల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి మైనారిటీ వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడ విద్యార్థుల యోగక్షేమాలను, వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సాయంత్రం అల్పాహారం తీసుకుంటూ ఆత్మీయంగా ముచ్చటించారు.

పలిమెల మండలంలో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

నూతన పీహెచ్‌సీ భవన పరిశీలన

పలిమెల, జూలై 08 ప్రభాత వార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల పరిధిలోని పలు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంతో పాటు, పంకెన గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి రికార్డులను, రోగులకు అందుబాటులో ఉన్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో సరిపడా మందులను ముందే స్టాక్ ఉంచుకోవాలని స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని, ప్రజా ఆరోగ్యంపై స్థానికులకు నిరంతరం అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.నూతన పీహెచ్‌సీ భవన పరిశీలన..అనంతరం పలిమెల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని డీఎంహెచ్ఓ తనిఖీ చేశారు. భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ కళ్యాణి, డాక్టర్ జగదీష్ ఖన్నా, మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల భద్రతే లక్ష్యం

భూపాలపల్లిలో షీ టీమ్ అవగాహన సదస్సు... అపరిచితుల ఫోన్ కాల్స్, సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి... షీ టీమ్ ఎస్సై ఫజల్ ఖాన్

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

విద్యార్థినుల సురక్షి త భవిష్యత్తు కోసం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భూపాలపల్లిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా షీ టీమ్ ఎస్సై ఫజల్ ఖాన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలికలు)లో ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా షీ టీమ్ ప్రతినిధులు విద్యార్థినులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. గుడ్ టచ్-బ్యాడ్ టచ్, మహిళల భద్రత, స్ట్రీట్ హరాస్మెంట్ (వీధి వేధింపులు), సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు.అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని.. వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, ఓటీపీలను ఎవరికీ పంచుకోవద్దని సూచించారు. విద్యార్థినులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఎవరైనా వేధింపులకు గురిచేసినా, అనుమానాస్పదంగా సంచరించినా వెంటనే షీ టీమ్ మొబైల్ నంబర్ 8712658162 కు ఫిర్యాదు చేయవచ్చని, బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు, అలాగే సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఆర్థిక నష్టాన్ని నివారించుకోవాలని పోలీసులు సూచించారు. కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బందితో పాటు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



వృద్ధురాలి మృతి కేసులో నిందితులను వదిలిపెట్టేది లేదు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన సీపీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

వృద్ధురాలి మృతి కేసులో నిందితులను వదిలిపెట్టేది లేదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. బుధవారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి చంద్రబాబు కాలనీలో నివాసముంటున్న ఎల్లపూల రమణమ్మ 65 తన నివాసంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ స్థానికుల సమాచారంతో మృతురాలి కుమారుడు ఇంటికి వచ్చి చూడగా రమణమ్మ మంచంపై మృతి చెంది ఉందని, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చెవికమ్మలు, సుమారు ఐదు తులాల బంగారు గాజులు కనిపించకపోవడంతో అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు



ప్రారంభించారని చెప్పారు. సంఘటన స్థలం, పరిసర ప్రాంతాలను పరిశీలించి, మృతురాలి కుమారుడితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. ఎవరిపైనైనా అనుమానం ఉన్నా, కీలక సమాచారం తెలిసినా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.నును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి నిందితులను త్వరితగతిన గుర్తిస్తామని హామీ ఇచ్చారు. గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి నుంచి పురోగతి వివరాలు తెలుసుకుని, పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించాలని, ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితులను త్వరితగతిన పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు.

బిజెపి సర్కార్ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోంది

సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి
పెద్దపల్లిలో ఆగస్టు 6 నుండి 14 వరకు సిపిఐ పాదయాత్ర

పెద్దపల్లి, ప్రభాతవార్త:

బిజెపి సర్కార్ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో గౌతమ్ గోవర్ధన్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ బిజెపి సర్కార్ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. దేశంలో మతోన్మాదం పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఆగస్టు 6 నుండి 14 వరకు పెద్దపల్లి జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ పాదయాత్రను జిల్లావ్యాప్తంగా సిపిఐ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.అనంతరం



సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవైన శంకరన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సెప్టెంబర్ ఒకటిన చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరిగే బహిరంగ సభకు తెలంగాణ నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి సునీల్, గోశిక మోహన్, కే కనకరాజు, కోడం స్వామి, మడికొండ ఓదెమ్మ, తాళ్లపల్లి మల్లయ్య, సిపిఐ కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య, తాళ్లపల్లి లక్ష్మ ణ్ పాల్గొన్నారు.

మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం

దివంగత ఫోటోగ్రాఫర్ భార్గవ కృష్ణకు ఘన నివాళి



సుల్తానాబాద్, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ తూర్పాటి భార్గవ కృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నేపథ్యంలో, ఆయన 11వ రోజు కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సుల్తానాబాద్ ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమంలోని మానసిక వికలాంగులకు భోజనం వడ్డించి, భార్గవ కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని సభ్యులు ప్రార్థించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు యెల్ల రాజు, సుల్తానాబాద్ అసోసియేషన్ కోశాధికారి మేరుగు హరీష్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు గంధం రాజేష్, తుమ్మ రాజ్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, భార్గవ కృష్ణ సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

పాల్గొన్న ప్రభుత్వ విప్

చందుర్తి / ప్రభాత వార్త చందుర్తి మండలం సనుగుల గ్రామంలో శ్రీ



పోచమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విప్ గ్రామ ప్రజలతో కలిసి మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య అనిల్, ఆత్మ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు నాగం కుమార్, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం

దివంగత ఫోటోగ్రాఫర్ భార్గవ కృష్ణకు ఘన నివాళి



సుల్తానాబాద్, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ తూర్పాటి భార్గవ కృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నేపథ్యంలో, ఆయన 11వ రోజు కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సుల్తానాబాద్ ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమంలోని మానసిక వికలాంగులకు భోజనం వడ్డించి, భార్గవ కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని సభ్యులు ప్రార్థించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు యెల్ల రాజు, సుల్తానాబాద్ అసోసియేషన్ కోశాధికారి మేరుగు హరీష్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు గంధం రాజేష్, తుమ్మ రాజ్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, భార్గవ కృష్ణ సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేరాలు-దారుణాలు

ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన నిందితులపై కేసు నమోదు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఆర్టీసీ డ్రైవర్ రేణిగుంట్ల శంకరయ్యపై దాడి చేసి విధులకు ఆటంకం కలిగించిన నిందితులపై పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బుధవారం ఉదయం 10 గంటలకు ఫిర్యాది అయిన రేణిగుంట్ల శంకరయ్య పెద్దపల్లి నుండి కరీంనగర్ కు ఆర్టీసీ బస్సును నడుపుకుంటూ వెళ్తుండగా ప్రమాదం తృటిలో తప్పింది. చీకురాయి వైపు నుండి వస్తున్న నిందితులు నగావత్ వినయ్ కుమార్, రవి నాయక్ తమ కారును నడుపుతూ సడన్ గా బస్సుకు అడ్డం వచ్చారు. ఆ తర్వాత ఫిర్యాది కారును తప్పించుకొని వెళ్తుండగా నిందితులు బస్సును వెంబడించారు. రంగంపల్లి కోర్ట్ చౌరస్తా వద్ద బస్సుకు అడ్డంగా కారును నిలిపి బస్సులో నుండి డ్రైవర్ శంకరయ్యను బయటకు లాగారు. నానా బూతులు తిడుతూ చేతులతో కొట్టి విధులకు ఆటంకం కలిగించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దపల్లి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ

ప్రతిమ సంస్థ ప్రతినిధులు చెన్నమనేని దీప వికాస్

చందుర్తి/ ప్రభాతవార్త



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ఘనంగా నిర్వహించిన పోచమ్మ బోనాల జాతర్లో రాష్ట్ర భాజపా నాయకురాలు డాక్టర్ చెన్నమనేని దీప వికాస్ భక్తులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా స్థానికులతో మమేకమై సంబరాల్లో పాల్గొన్న ఆమె, తెలంగాణ సాంస్కృతిక విలువలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బోనాల జాతర తెలంగాణలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో తెలంగాణ ప్రజలను చల్లగా చూడాలని ఆమె వేడుకున్నారు. పాడిపంటలతో తెలంగాణ సుభిక్షంగా ఉండే విధంగా అమ్మవారు చూడాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్, మాజీ సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ రామారావు పల్లి సర్పంచ్ వాణి గంగస్వామి స్వరూప మేకనపల్లి మల్లేశం, దేవయ్య, ఎగోలపు గణేష్, సురేష్, రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, , రవి నాయక్, , సాగర్, శ్రీనివాస్ రెడ్డి, తిరుమల హనుమయ్య చారి, కుసుంబ లింగారావు, బోర్ గాయ తిరుపతి,శ్రీరామ్ ,రమేష్, మ్యాకల జలంధర్, చిర్రం తిరుపతి,చింతకుంట సాగర్, నాయకులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

కౌన్సిలర్ సిద్ద తిరుపతి

సుల్తానాబాద్,ప్రభాతవార్త: ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ 13వ వార్డులో ఓటర్ ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ సిద్ద తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు (బి ఎల్ ఓ లు), ఎన్నికల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సిద్ద తిరుపతి మాట్లాడుతూ, ఓటు హక్కుకు అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు తమ వివరాలను పరిశీలించి ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సవరణలు చేయించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో దొంగ ఓట్లు లేకుండా చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను పూర్తి చేయాలని బి ఎల్ ఓ లు, మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ లు, ఎన్నికల సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

కథలాపూర్ ప్రభాతవార్త,



బుధవారం మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వై ఎస్ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా కథలాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి మాట్లాడుతూ,అపర భగీరథుడు జనహృదయ నేత , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనే బీడు భూములను సస్యశ్యామలం చేయడమే ప్రధాన లక్ష్యంగా కంకణం కట్టుకొని, జల యజ్ఞం పేరిట వరద కాలువ లాంటి గొప్ప ప్రణాళికలతో రైతుల పక్షపాతిగా తను ముఖ్యమంత్రిగా గెలిచిన పిమ్మటే మొదటి సంతకముగా ఉచిత కరెంటు ఫైల్ పై చేసిన మహోన్నతమైన వ్యక్తి, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి స్కీమును తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఆయన ఉదయించే సూర్యుడిలా వెలుగయ్యాడు, ఆరోగ్యశ్రీ లాంటి పథకాన్ని ప్రవేశపెట్టి కార్పొరేట్ వైద్యాన్ని పేద ప్రజలకు అందించి ఆ భారాన్ని ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్న గొప్ప మానవతావాది, ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబు మేళ అనే కార్యక్రమాన్ని నిర్వహించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పనను కల్పించిన ఆయన జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప భాగ్యంగా భావిస్తూ ఆయన ఆశయ సాధనలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతి ఒక్కరు బాధ్యతలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు, వెలిచాల సత్యనారాయణ, మూబినోద్దీన్,గోపిడి ధనుజయరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జవ్వజి రవి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ,అంగ మహేష్, ఆకుల సంతోష్, ముద్దరకొల అనిల్, మొయినోద్దీన్, నాసర్ గడ్డం అరుణ్ పాల్గొన్నారు

సర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



సర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 25వ వార్డులో వార్డు కౌన్సిలర్ కలాల రాధా సాయిచంద్ ఆధ్వర్యంలో మార్కండేయ మందిరం ఆవరణలో ఏర్పాటుచేసిన సర్ హెల్ప్ డెస్క్ ను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ప్రత్యేక ఓటర్ల జాబితా జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించాలని బీఎల్ వో లను ఆర్డీవో ఆదేశించారు. డిజిటలైజేషన్ పై బీఎల్వో ల నుంచి వివరాలు తీసుకున్న ఆర్డీవో ఎన్యుమ్ంషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ పనులను గడువులోపు పూర్తిచేయాలని సూచించారు. అర్హులందరికి ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ చైతన్య, వార్డు కౌన్సిలర్ కలాల రాధ సాయి చంద్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా కేసుపాక రాజేష్ నియామకం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులుగా బూర్గంపహాడ్ కు చెందిన కేసుపా క రాజేష్ ను నియమిస్తూ బుధవారం జిల్లా ఎ స్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన కేసుపాక రాజేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడుగా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియమా నికి సహకరించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు, డిసిసి అధ్యక్షురాలు దేవి ప్ర సన్నకు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ కావంపల్లి సత్యనారాయణ కు, భద్రాద్రి కొత్త గూ డెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ కు, కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ, ఎస్సీ సెల్ పురోభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

సమాజంలో పిల్లలపై సెల్ హల్ చల్ ప్రభావం

పిల్లలను వేధిస్తున్న సమస్య ఫోన్ అడిక్షన్

క్రిసోలైట్ రెయిన్‌బో స్కూల్‌లో అవగాహన సదస్సు

కోరుట్ల, ప్రభాతవార్త :



సమాజంలో పిల్లలపై సెల్ హల్ చల్ ప్రభావం చూపిస్తుందని,సెల్ ఫోన్ తో మంచి ఎంతో చెడు అంతే ఉంటుందని, పిల్లలను వేధిస్తున్న సమస్య ఖిఫోన్ అడిక్షన్ఖి ఒక్కటి అని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, మిమిక్రీ ఆర్టిస్ట్ తిరునగర్ సుధాకర్ అన్నారు. కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట క్రిసోలైట్ రెయిన్‌బో స్కూల్‌లో విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, మిమిక్రీ ఆర్టిస్ట్ తిరునగర్ సుధాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్యం భవితవ్యంపై ప్రభావాన్ని చూపిస్తుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లలను వేధిస్తున్న ప్రధాన సమస్యలైన ఖిఫోన్ అడిక్షన్ఖి ఖిజంక్ ఫుడ్ఖి వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కేవలం మాటలతో కాక అద్భుతమైన మిమిక్రీ ప్రతిభతో, వినోదాత్మకమైన పప్పెట్ షో ద్వారా పిల్లలకు అర్థమయ్యేలా సందేశాన్ని అందించారు. విద్యార్థులు ఫోన్‌కు దూరంగా ఉంటూ, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, మిమిక్రీ ఆర్టిస్ట్ తిరునగర్ సుధాకర్ వివరించారు. పిల్లల్లో మంచి మార్పును తీసుకువచ్చే ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ హెరాల్డ్ సార్, ప్రిన్సిపాల్ సుహాసిని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్లు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని మోడల్ స్కూల్ లో ఖాళీగా వున్న సీట్లకోసం స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాగసుధారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6 8, 9 తరగతుల్లో వున్న ఖాళీలకోసం 8106192791 కు సంప్రదించాలని, ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలన్నారు.

గుమ్లాపూర్ గ్రామంలో వన మహోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో బుధవారం వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘువరన్ , ఎంపీడీఓ రామకృష్ణ , ఎంపీవో రాజశేఖర్ కలిసి మొక్కలు నాటి, ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం గ్రామంలోని నర్సరీ, కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. డీఆర్డీఏ పీడీ రఘువరన్ మాట్లాడుతూ వనమహోత్సవం లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి ఇంటిలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో విస్తృతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రౌట్ల స్రవంతి , ఉపసర్పంచ్ అరుణ్ కుమార్ , పంచాయతీ కార్యదర్శి గంగాజల , ఏపీఓ ధారా సింగ్ , టీఏ శ్రావంతి , ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్ , గ్రామస్థాయి సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



సంకల్పం సమిష్టి కృషి తో రెట్టింపైన విద్యార్థులు..

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని దమ్మన్నపేట లో సర్పంచ్ తొగరి రాజమణి లక్ష్మీపతి, పాలకవర్గం సమిష్టి కృషితో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికతో రెట్టింపయ్యింది. ఉపాధ్యాయుల అద్భుతమైన ప్రోత్సాహం కల్పకోట కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీపీ ఎస్ దమ్మన్నపేట పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో 28 మంది విద్యార్థులు మాత్రమే ఉండేవారని, కానీ ఈ ఏడాది గ్రామ సర్పంచ్ తొగరి రాజమణిలక్ష్మీపతి ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఆ సంఖ్య 70కి చేరుకుంది. ఈ సందర్భంగా వారిని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు త్రిలోచన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

లింగంపేట వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కోసం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొర

మేడిపల్లి, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని లింగంపేట వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ చొరవ తీసుకున్నారు. ఈ మేరకు జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఫోన్ చేసి, జగిత్యాల నుంచి మేడిపల్లి, భీమారం, మన్నేగూడెం మీదుగా లింగంపేట వరకు బస్సు సర్వీస్ నడిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే సూచన మేరకు పార్టీలకు అతీతంగా నాయకులు జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి బస్సు సౌకర్యం ఆవశ్యకతను వివరించారు. ఈ మార్గంలో ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, ప్రజలకు బస్సు సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.డిపో మేనేజర్‌ను కలిసిన వారిలో సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఉప సర్పంచ్ తేలు రాజేందర్, కొత్తపల్లి మహేష్, సుధవేణి గంగాధర్, రాకేష్ రావు తదితరులు ఉన్నారు.

ప్రథమ పౌరులకు పాఠాలు.. అభివృద్ధికి సోపానాలు.

బయ్యారం,ప్రభాతవార్త,జులై 8.

గ్రామ సమస్యలు,పరిపాలన,అభివృద్ధి తదితర అంశాలపై సర్పంచులకు,పంచాయతీ కార్యదర్శులకు జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం బుధవారం మొదలైంది. జిల్లాలో గ్రామ పంచాయతీల ప్రథమ పౌరులకు మొదటి విడత ఐదు శాఖల అధికారులతో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ అధికారి దివ్య,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క,ఎంపీ బలరామ్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొని సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్,జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ పాల్గొని బయ్యారం,జగ్గుతండా గ్రామపంచాయతిలలో పలు సమస్యలపై మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందించినట్లు తెలిపారు.

ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 8, ప్రభాతవార్త :



ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన 3 రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఇంగ్లీష్, హిందీ, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను ఉపాధ్యాయులు పెంపొందించుకోవాలని తెలిపారు. ఐసిటీ టూల్స్, ఏఐ లను భౌతిక శాస్త్రంలో వినియోగించే విధానం, రేపటి తరం విద్యార్థులను తయారు చేయాలంటే ముందుగా మనం సాంకేతిక పరిజ్ఞానాన్ని సమగ్రంగా తెలుసుకోవాలని, శిక్షణ కార్యక్రమాల ద్వారా సమగ్ర విద్య అభ్యసన కార్యక్రమాలలో పాల్గొంటూ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని సవాళ్లకు ఎదుర్కొనే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు తయారు కావాలని తెలిపారు. టాయి ఆధారంగా విద్యాబోధన చేయాలని, విద్యార్థులకు ఈ సంవత్సరం అందజేసిన వర్క్ బుక్ లను సమర్థవంతంగా వినియోగించాలని, ప్రతి విద్యార్థికి డిజిటల్ లిటరసీపై అవగాహన ఉండే విధంగా విద్యాబోధన చేయాలని, ఇంట్రాక్టివ్ ప్లాట్ ప్యానల్స్ వినియోగించాలని, విద్యార్థులచే ప్రయోగాలు చేయించాలని, కృత్యాధార బోధన చేయాలని పలు సూచనలు చేశారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి హోలిస్టిక్ విధానం అవలంబించడం ద్వారా విద్యా వికాసం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, శిక్షణ కేంద్ర ఇన్చార్జి ఉమబాల, జిల్లాస్థాయి శిక్షకులు దూడ రాజనర్సు బాబు, శ్రీనాథ్, రాయిస్ అహ్మద్ , సమ్మయ్య, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి

ఘన వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలి

కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జులై 08, ప్రభాతవార్త:



జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఘన వ్యర్థాల నిర్వహణ, గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ), జిల్లా పంచాయతీ శాఖల పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన పేదలకు రెండో దశలో ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా మంజూరు చేయాలని తెలిపారు. మండలాల వారీగా గృహాల నిర్మాణ పురోగతిని ఎంపీడీవోలతో సమీక్షించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించి, ఇళ్ల నిర్మాణం నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి ఇంటి నుంచి ప్రతిరోజూ చెత్త సేకరణ తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశించారు. చెత్తను శాస్త్రీయంగా నిర్వహించి సేంద్రియ ఎరువుల తయారీతో పాటు ఇతర ఆదాయ వనరులను అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుధ్యాన్ని మెరుగ్గా నిర్వహించాలని, స్టీల్ బ్యాంకుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్లాస్టిక్



వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వస్తువులపై నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యావరణ నష్టాలపై ప్రజలు, వ్యాపారుల్లో అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి వారం రెండు రోజుల పాటు డ్రై డే కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫాగింగ్, స్ప్రేయింగ్ వంటి నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. గతంలో డెంగ్యూ కేసులు అధికంగా నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేక ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ప్రతిరోజూ సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచడంతో పాటు క్లోరినేషన్ ప్రక్రియను నిరంతరం నిర్వహించాలని సూచించారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని, ఇందుకు అవసరమైన స్థలాలను ముందుగానే గుర్తించి సిద్ధం చేయాలని తెలిపారు. అలాగే ఫామ్ పాండ్ల నిర్మాణంలో నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, డీపీవో శ్రీనివాస్, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

కలెక్టర్ కుమార్ దీపక్



జన్నారం, జూలై 8, ప్రభాతవార్త:ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జన్నారం మండలం అక్కపల్లిగూడ గ్రామంలోని మండల పరిషత్ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలను జన్నారం మండల తహసిల్దార్ బక్కయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ లతో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధనా తీరు, రిజిస్టర్లు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పొనకల్ గ్రామంలోని భవిత వనరుల కేంద్రం, మండల పరిషత్ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, మూత్రశాలలు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కవ్వాల్ గ్రామంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, పరిసరాలు పరిశీలించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓ.పి. రిజిస్టర్, వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలు పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీలు, ప్రజల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి, ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై సమీక్షించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 24వ తేదీ లోగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులకు మంజూరైన ఇండ్లు నిర్మాణం త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం దండేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, ఓ.పి. సేవలు, ప్రతిరోజు ఆసుపత్రికి వస్తున్న ప్రజల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు సర్పంచులు..

ప్రభుత్వ విప్ విజయరమణరావు సమక్షంలో చేరికలు

అభివృద్ధిలో భాగస్వాములమంటూ వెల్లడి



సుల్తానాబాద్, ప్రభాతవార్త: సుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రామ సర్పంచ్ కర్రె గట్టయ్య, కనుకుల గ్రామ సర్పంచ్ కర్రె కవిత కుమార్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు, నాయకులు బుధవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ.. గర్రెపల్లి నుంచి కదంబాపూర్, కనుకుల మీదుగా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు రూ.100 కోట్ల వ్యయంతో నిర్మించనున్న తారు రహదారి సహా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, ప్రజాపాలనకు ప్రజల ఆశీర్వాదం లభిస్తోందని పేర్కొన్నారు. చేరిన నాయకుల సేవలను గ్రామాల అభివృద్ధికి వినియోగించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. దామోదర్‌రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నామని రాజిరెడ్డి, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణీల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై పవిత్ర

సూపర్వైజరీ స్టాఫ్ సమీక్ష సమావేశంలో అధికారులకు ఆదేశం



పెద్దపల్లి, ప్రభాతవార్త: గర్భిణీల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై పవిత్ర ఆదేశించారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం పెద్దపల్లిలో జిల్లా పరిధిలోని ఆరోగ్య పర్యవేక్షకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై పవిత్ర మాట్లాడుతూ జిల్లాలో గర్భిణీ స్త్రీల నమోదు, క్రమం తప్పకుండా నిర్వహించే పరీక్షలు, హై రిస్క్ గర్భిణీల గుర్తింపు, వైద్య సేవల అందజేతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, అతిసార వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలను ముమ్మరం చేయాలని, ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని చెప్పారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి వెంటనే పరీక్షలు నిర్వహించి సకాలంలో తగిన చికిత్స అందించాలన్నారు. నెలవారీ నివేదికలను సమీక్షించి, అన్ని నివేదికలను సకాలంలో, ఖచ్చితమైన సమాచారంతో సమర్పించాలని అధికారులకు సూచించారు. శాఖకు సంబంధించిన అన్ని ఆరోగ్య కార్యక్రమాలను లక్ష్యాలకు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరాములు, జిల్లా స్థాయి అధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

టెలీ.. లా.. ఉచిత న్యాయ సలహా పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: సాధారణంగా ఏదయినా న్యాయ సమస్య ఎదురైతే సామాన్యుడు పరేషాన్ అవుతుంటాడు. ఎవరిని సంప్రదించాలి? వకీల్ ఫీజు ఎంత ఉంటుందో? కోర్టుల చుట్టూ తిరుగాలా? అనే ప్రశ్నలతో స తమతమవుతుంటాడు. చిన్న సమాచారం తెలుసుకోవాలన్నా వేల రూపాయలతో కూడిన పని అనుకుంటారు. ఈ నేపథ్యంలో పేద, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం టెలీ.. లా విధానాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్ తెలిపారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషి

నాణ్యతతో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి.

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.



మెట్‌పల్లి,ప్రభాతవార్త: ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని,నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ వైద్యాశాల, కళాశాల భవన నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం,ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పనుల పురోగతిని పరిశీలించి నిర్మాణంలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన విద్యా,వైద్య సేవలు అందించడంలో ఇట్టి భవనాలు కీలకమని, సంబంధిత గుత్తేదారు నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు.నిర్మాణంలో నాణ్యత ప్రమాణా లను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన సామగ్రిని ఉపయోగించా లని స్పష్టం చేశారు.ప్రతి దశలో ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి పనుల నాణ్యతను నిర్ధారించాలని,నిర్మాణ పనులతో పాటు విద్యుత్, తాగునీరు,పారిశుద్ధం తదితర మౌలిక సదు పాయాలను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని,అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయించాలని కలెక్టర్ తెలిపారు.ఈపరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము,తహసీల్దార్ నీత, ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ సాజిద్ అహ్మద్,పాల్గొన్నారు.

వర్షాకాలంలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం..

బాలకిషన్ నగర్‌లో నూతన కల్వర్టు నిర్మాణానికి చైర్మన్ భూమిపూజ



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : ప్రతి వర్షాకాలంలో పట్టణ ప్రజలను వేధిస్తున్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మెట్‌పల్లి మున్సిపాలిటీ కీలక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా పట్టణంలోని బాలకిషన్ నగర్ ప్రధాన రహదారిపై (మాసం సత్తయ్య గోదాం రోడ్) మురికి కాలువ నీరు సజావుగా ప్రవహించేలా నూతన కల్వర్టు నిర్మాణ పనులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది వర్షాకాలంలో భారీ వర్షాల కారణంగా డ్రైనేజీ నీరు రోడ్లపైకి చేరి స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక ప్రణాళికతో కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కల్వర్టు పూర్తయిన అనంతరం వర్షపు నీరు, డ్రైనేజీ నీరు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రవహించడంతో పాటు రహదారిపై నీరు నిల్వ ఉండే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నామని చైర్మన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్, ఇతర మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ డీఈ, ఏఈ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్

సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు.



మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త: చెక్ బౌన్స్ కేసుల్లో సత్వర న్యాయం కోసం ఈ నెల 18 న స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు ఇంచార్జి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బుధవారం స్పెషల్ లోక్ అదాలత్ విజయవంతం కోసం పట్టణంలోని కోర్టులో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కోసం నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతం కోసం ఇరుపక్షాల న్యాయవాదులు,పోలీస్ అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.ముఖ్యంగా వారంట్ ఉన్న కేసుల్లో పోలీసులు చొరవ చూపాలని సీఐ, ఎస్సైలకు సూచించారు. పరస్పరం రాజీ చేసుకోవడం ద్వారా మాత్రమే ఇరు పక్షాలకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి కాసుల్ల పావని,సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దయ్యా రాజారాం,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్,సిఐ సురేష్ బాబు, లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు,మగ్గిడి వెంకట నర్సయ్య,గంద్ర ప్రవీణ్ రావు,ఏలేటి నరేందర్ రెడ్డి,గడ్డం శంకర్ రెడ్డి,ఎలాల మధుసూదన్ రెడ్డి,వేముల సునీల్,బక్కూరి రమేష్,తెడ్డు ఆనంద్,ఎస్ఐ లు కిరణ్ కుమార్,అశోక్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.37లక్షలు

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.



మెట్‌పల్లి,ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.37 లక్షలతో పరిపాలనా అనుమతి మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..మెట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాత భవనం తొలగించబడిన నేపథ్యంలో ప్రస్తుతం పాఠశాలలో కేవలం రెండు తరగతి గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మొత్తం 160 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 7గురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని,ప్రస్తుతం ఉన్న తరగతి గదులు సరిపోక విద్యార్థులు బోధనాభ్యాసంలో ఇబ్బందులు ఎదు ర్కొంటున్నందున ప్రధానోపాధ్యాయులు ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు.కాగా తెలంగాణ విద్యా మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ(టీజీఈడబ్ల్యూఐడీసీ), కరీంనగర్ కార్యనిర్వాహక ఇంజనీర్ సమర్పించిన అంచనా నివేదికను పరిశీలించిన అనంతరం జీఎస్టీ మినహాయించి రూ.37 లక్షల వ్యయంతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి పరిపాలనా అనుమతి మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఇట్టి పనుల నిర్వహణ కోసం జీఎస్టీ మినహాయించి రూ.37 లక్షలను మెప్మా అందుబాటులో ఉన్న నిధుల నుంచి మెట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఖాతాకు విడుదల చేసి, నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు డైరెక్టర్,మెప్మాకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

మెట్‌పల్లి వార్త



తీరిన ఇందిరానగర్ నీటి కష్టాలు.

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ఇందిరానగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు తెరపడింది. కాలనీకి సరఫరా అయ్యే మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ బ్లాక్ కావడంతో స్థానికులు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.కాలనీవాసుల కష్టాలను గమనించిన 3.వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బర్ల సూరి తక్షణమే స్పందించారు. సమస్య తీవ్రతను ఆయన ఫోన్ ద్వారా స్థానిక మున్సిపల్ కమిషనర్ దృష్టికి బుధవారం తీసుకెళ్లారు. బర్ల సూరి విజ్ఞప్తిపై మున్సిపల్ యంత్రాంగం వెంటనే కదిలింది. సంబంధిత మున్సిపల్ సిబ్బంది కాలనీకి చేరుకుని, బ్లాక్ అయిన పైప్ లైన్‌ను యుద్ధప్రతిపాదికన మరమ్మత్తు చేశారు. జనం పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకుని, గంటల వ్యవధిలోనే తాగునీటి సమస్యను పరిష్కరించేలా చొరవ చూపిన కాంగ్రెస్ నాయకుడు బర్ల సూరికి 3.వ వార్డు కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించాలి

12వ వార్డు హెల్ప్‌డెస్క్‌ను సందర్శించిన తహసీల్దార్ నీతా



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని 12వ వార్డులో కౌన్సిలర్ సుమయ తబస్సుం ముఖిమే ఆధ్వర్యంలో ఓటర్ల సందేహాలను నివృత్తి చేసేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను తహసీల్దార్ నీతా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రైసోద్దీన్, కాంగ్రెస్ పార్టీ బీఎల్ఎస్ సూపర్వైజర్ మాసుల ప్రవీణ్ పాల్గొన్నారు. హెల్ప్‌డెస్క్ నిర్వహణను పరిశీలించిన తహసీల్దార్, బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ప్రతి అర్హ ఓటరుకు సంబంధిత దరఖాస్తు ఫారాలను అందజేసి, వాటిని పూర్తిగా నింపుకునేలా అవసరమైన సహకారం అందించాలని సూచించారు. నిర్ణీత గడువులోపు అన్ని దరఖాస్తులను సేకరించి సంబంధిత అధికారులకు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని వెంటనే నివృత్తి చేసి ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త, కాంగ్రెస్ నాయకుడు లతీఫ్, షారు, పాండు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ఒక మొక్క నాటాలి

సర్పంచ్ జగన్ గౌడ్.

మెట్‌పల్లి,ప్రభాతవార్త: గ్రామంలో ప్రతీ ఇంటికి ఒక మొక్క నాటాలని సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ అన్నారు.మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో హరిత హారం కార్యక్రమంలో భాగంగా బుధవారం రోడ్డుకు ఇరువైపుల చెట్ల నాటే కార్యక్రమం పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రారంభించారు. చెట్లు నాటడం, వాటిని సంరక్షించడం అందరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమ్మంలో పంచాయతీ కార్యదర్శి గుంటుక మమత, ఉపసర్పంచ్ లక్క చిన్నయ్య,గంగనర్స య్య, నారాయణ, పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయాల్లో స్టాక్ బోర్డుఖిలు తప్పనిసరి చేయాలి

సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి వినతి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



విద్యుత్ మీటర్ల మంజూరులో కిందిస్థాయి అధికారుల (ఏఈల) పక్షపాతాన్ని అరికట్టేందుకు, రాష్ట్రంలోని ప్రతి విద్యుత్ కార్యాలయంలో మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంటు పోల్స్ స్టాక్ వివరాలతో ఖినోటీస్ బోర్డుఖిలు ఏర్పాటు చేయాలని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సంస్థ అధ్యక్షుడు బియ్యంకర్ శ్రీనివాస్ బుధవారం రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్‌కు వినతిపత్రం ఇచ్చారు కొత్త మీటర్ల కోసం దరఖాస్తు చేస్తే ఏఈలు స్టాక్ లేదంటున్నారని, ఎస్ఈలు మాత్రం స్టాక్ ఉందంటున్నారని ఆయన ఆరోపించారు. అధికారుల ఇష్టారాజ్యంగా కాకుండా, పారదర్శకత కోసం వెంటనే జీవో జారీ చేయాలని కోరారు. అలాగే, సిరిసిల్ల సెస్ ఇటీవల టీజీ ఎన్పీడీసీఎల్ లోకి మారినందున వినియోగదారులతో తక్షణమే సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త సిరిసిల్ల



పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుర దేవరాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు సుర దేవరాజు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వైయస్సార్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన మహనీయుడని కొనియాడారు . ఆరోగ్యశ్రీ పథకం వంటి పథకాలను అమలు చేసిన నాయకుడని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, అకునూరు బాలరాజు, బొప్ప దేవయ్య, ప్రభాకర్,కిరణ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. రైతు భరోసా నిధులు విడుదల సందర్భంగా సీఎం, మంత్రుల చిత్రపటానికి పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ వాన కాలం ఖరీఫ్ పంటకు రైతు భరోసా నిధులు మొదటి విడత విడుదల చేయడం జరిగిందన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విడుదలవారీగా రైతు భరోసా నిధులను విడుదల చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్ష వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం నెరవేస్తుందని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసిందని, వారి ఖాతాలో డబ్బులు ప్రభుత్వం జమ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, బాలరాజు, కిరణ్, బొప్ప దేవయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు



విద్యార్థులు డ్రగ్స్,గంజాయి కి దూరంగా ఉండాలి

సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారిసైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: విద్యార్థులు డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని వికాస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు.ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, నకిలీ వెబ్‌సైట్లను నమ్మవద్దని సూచించారు.ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్ ఎవరికీ వెల్లడించవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడంతో పాటు సమీప పోలీస్ స్టేషన్‌లో , సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి అలవాట్లు అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగన్ , అధ్యాపకులు, పోలీసు అధికారులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త



:ఆరోగ్యశ్రీ ప్రధాత పేదల పెన్నిధి దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. వైయస్సార్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయంతి పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పాలనలో సరికొత్త రికార్డ్ సృష్టించిన మహోన్నత వ్యక్తి వైయస్సార్ అని కొనియాడారు. వైయస్సార్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రజల గుండెల్లో ఇప్పటికీ చిరస్థాయిగా నిలిచాయని అన్నారు. అనంతరం రైతు పండుగ నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దమ్మ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ లు గాండ్లబాలక్ష్మి, అక్కపల్లి బాలయ్య, మాజీ ఎంపీటీసీ మెరుగు నాగభూషణం, సీనియర్ నాయకులు యెల్లె బాలకృష్ణ, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, తాళ్ల బాలా గౌడ్, దేశెట్టి రాజశేఖర్, బంగ్లా రాజు గౌడ్, శివంది శ్రీనివాస్, అక్బరుద్దీన్, గౌరీ శంకర్, కోడెల ప్రవీణ్, లక్కం బాబు, టేకుమల్ల ప్రవీణ్, నిశాంత్, నరేష్, గుడికాడ బాలయ్య, ఎడబోయిన ప్రభాకర్, శంకర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



ఆనారోగ్యముతో చిప్పల పెల్లి సర్పంచ్ లక్ష్మణ్ మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ మాశెట్టి లక్ష్మణ్ (లచ్చయ్య)అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు.అన్న అంటే ఆదుకునే సర్పంచ్ ఇక లేరు అంటు గ్రామస్తులు శోక సంద్రంలో మునిగిపోయారు. లచ్చయ్య గతంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పనిచేసి రైతుల మన్ననలను పొందారు.గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన లచ్చయ్య ముందుండి ఆర్థికంగా,మానసికముగా ఎంతో ధైర్యమును ఇచ్చే వారని గ్రామస్తులు అన్నారు.ముస్తాబాద్ మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులుగా రెండుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై ఇప్పటికి కొనసాగుతున్నాడు. సంఘం అభివృద్ధిలో కీలకపాత్ర పోషించి ఆర్యవైశ్య సోదరీ సోదరీమణుల మనుషులు గెలుచుకున్నారు. కులమత వర్గ భేదాలు లేకుండా ఒక్క ఆర్యవైశ్య పుత్రుడైన అందరితో కలిసిమెలిసి ఉండేవారన్నారు. బిఆర్ఎస్ పార్టీలో కీలక పాత్ర పోషించి జిల్లా రాష్ట్ర స్థాయిల్లో గుర్తింపు తెచ్చుకున్నాడు.అతనికి భార్యరమ,కొడుకు,కూతురు ఉన్నారు.

ఘనంగా వైయస్ జయంతి వేడుకలు..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి చౌరస్తా లో దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు బుధవారము మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముని గల రాజు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు వైయస్సార్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ సంక్షేమ పాలనలో సరికొత్త రికార్డ్ సృష్టించిన మహోన్నత వ్యక్తి వైయస్సార్ అని కొనియాడారు.వైయస్సార్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రజల గుండెల్లో ఇప్పటికీ చిరస్థాయిగా నిలిచాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జూకంటి సుధాకర్ రావు ను పరామర్శించిన కొండూరీ రవీందర్ రావు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

నామాపూర్ మాజీ ఎంపీటీసీ జూకంటి సులోచన ఇటీవలే మృతి చెందడం జరిగింది.వారి కుటుంబ సభ్యులను అమృత్ రావులను నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు బుధవారం పరామర్శించారు.

రైతు భరోసా విడుదల పై తంగళ్ళపల్లి లో సంబరాలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ మండల మునిగల రాజు ఆధ్వర్యంలో రైతు భరోసా నిధుల విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి,ప్రభుత్వ పెద్దలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం,రైతు సంక్షేమ ప్రభుత్వం అని అన్నారు.వాన కాలం ఖరీఫ్ పంటకు రైతు భరోసా నిధులు మొదటి విడత విడుదల చేయడం జరిగిందన్నారు.రైతు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విడుదలవారీగా రైతు భరోసా నిధులను విడుదల చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్ష వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం నెరవేస్తుందని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసిందని, వారి ఖాతాలో డబ్బులు ప్రభుత్వం జమ చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

◆సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

◆ప్రతి ఇంటిని తనిఖీ చేస్తూ దోమల నివారణ చర్యలు

◆జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్ పారిశుద్ధ్య నిర్వహణ, డ్రై డే కార్యక్రమాలు, యాంటీ లార్వా చర్యలు, ఫీవర్ సర్వేలు, దోమల నివారణ చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పలు వార్డుల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి చేపడుతున్న చర్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను పూర్తిగా అదుపులోకి తీసుకురావాలంటే ప్రతి ఇంటిని పరిశీలించడం అత్యంత అవసరమన్నారు. ఇళ్లలో పాత టైర్లు, కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, ఖాళీ సీసాలు, నీరు నిల్వ ఉండే పాత్రలు వంటి వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. దోమల లార్వా పెరిగే ప్రాంతాల్లో యాంటీ లార్వా స్ప్రేలు, ఆయిల్ బాల్స్ వినియోగించాలని సూచించారు. ప్రతి రోజు డ్రై డే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఫీవర్ సర్వేలను నిరంతరం కొనసాగిస్తూ జ్వర లక్షణాలు ఉన్న వారిని వెంటనే పరీక్షలకు పంపించాలని తెలిపారు. ఫీల్డ్ స్థాయిలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులనే నివేదికలుగా సమర్పించాలని, తప్పుడు సమాచారం ఇవ్వకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజల్లో పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించాలని, "మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం – సీజనల్ వ్యాధులను దూరం చేద్దాం" అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చెత్త సేకరణ వాహనాలు, మైకింగ్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. అలాగే వీధి ఆహార విక్రేతల వద్ద పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు, వైద్య సామగ్రి తగినంత అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డిప్యూటీ జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

సువిద్య హైస్కూల్‌లో
ఘనంగా 'మాక్ ఎలక్షన్'

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:





ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంత విలువైనదో చిన్నప్పటి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జగిత్యాల పట్టణంలోని సువిద్య స్మార్ట్ స్కూల్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించింది. విద్యార్థుల కొరకు స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికల పేరుతో మాక్ ఎలక్షన్ నిర్వహించి ప్రజాస్వామ్య స్ఫూర్తిని, ఓటుపై అవగాహనను కల్పించారు. రాంబజార్‌లో ఉన్న సువిద్య స్మార్ట్ స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి స్కూల్ లీడర్, ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ సెక్రటరీ, డిసిప్లిన్ కమాండర్ వంటి వివిధ పదవులకు విద్యార్థులు అభ్యర్థులుగా పోటీ చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియను నిజమైన సాధారణ ఎన్నికల తరహాలోనే నిర్వహిస్తూ, బ్యాలెట్ పేపర్ల ద్వారా విద్యార్థులు తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు. ఓటు వేయడం, అభ్యర్థిని ఎన్నుకోవడం, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ప్రాముఖ్యత వంటి అంశాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ భావితరాలను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో, విద్యార్థులను చైతన్యవంతమైన ఓటర్లుగా మార్చడమే పాఠశాల ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యత వంటి అంశాలపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కలిగేలా ఈ మాక్ ఎలక్షన్ ఎంతగానో ఉపయోగపడిందని పేర్కొన్నారు. ప్రతి ఓటు ఎంతో విలువైనదనే సందేశాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమని వివరించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



ప్రజా శ్రేయస్సే ధ్యేయం..

లబ్ధిదారులకు ఇంకుడు గుంతల చెక్కుల పంపిణీ

కమునూరు గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్

బీర్‌పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కమునూర్ గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా విస్తృత అవగాహన కల్పించడమే కాకుండా, వాటి నిర్మాణాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. సమస్య ఏదైనా ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తూ, గ్రామాభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్నారు సమస్యను గుర్తించి వెంటనే స్పందించి గతంలోనే ఇంకుడు గుంతలు నిర్మించుకొని, సుదీర్ఘ కాలంగా బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారుల సమస్యను సర్పంచ్ తోట శ్రీనివాస్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. రోజుల తరబడి నిలిచిపోయిన బిల్లుల మంజూరు కోసం ఆయన వెనకడుగు వేయకుండా స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. లబ్ధిదారులకు న్యాయం జరగాలనే కృతనిశ్చయంతో పట్టుబట్టి, ఎట్టకేలకు నిధులు మంజూరు చేయించడంలో ఆయన విజయం సాధించారు. అధికారుల నుండి బిల్లులు మంజూరు కావడంతో, బుధవారం రోజున ఇంకుడు గుంతలు నిర్మించుకున్న లబ్ధిదారులకు సర్పంచ్ తోట శ్రీనివాస్ , ఉప సర్పంచ్ తరాల మల్లేష్ , కార్యదర్శి లక్ష్మ గ్ణ్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. చాలా రోజులుగా ఎదురుచూస్తున్న బిల్లులు చేతికి అందడంతో లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వ్యక్తమైంది. తమ ఇబ్బందులను అర్థం చేసుకుని, బిల్లుల మంజూరు కోసం అహర్నిశలు కృషి చేసిన గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్‌ను, గ్రామ పాలకవర్గాన్ని గ్రామ ప్రజలు ఈ సందర్భంగా ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా సర్పం తోట శ్రీనివాస్ మాట్లాడుతూ "గ్రామ ప్రజల ఇబ్బందులను తీర్చడమే మా ప్రథమ కర్తవ్యం. ఇంకుడు గుంతల నిర్మాణంతో పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా, పెండింగ్ బిల్లులను ఇప్పించి లబ్ధిదారులకు భరోసా ఇవ్వడం సంతోషంగా ఉంది." అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తరాల మల్లేష్, గ్రామ కార్యదర్శి లక్ష్మ గ్ణ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు మరియు లబ్ధిదారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



జోహార్ వైఎస్సార్..!

కొడిమ్యాలలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు

మహానేతకు కాంగ్రెస్ నేతల ఘన నివాళి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన అరుదైన ప్రజానాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు, జలయజ్ఞం వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా కోట్లాది ప్రజల జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన ప్రజా సంక్షేమ పాలన, సేవాభావం, ప్రజల పట్ల అంకితభావం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమని, వైఎస్సార్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి, కొడిమ్యాల మండల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, చిలివేరి నారాయణ గౌడ్, గుడి మల్లికార్జున్ రెడ్డి, గోగూరి మహిపాల్ రెడ్డి, కొండూరి రాజేష్, పర్లపల్లి ప్రసాద్, ముమ్మాడి స్వామి, సింగిరెడ్డి వినోద్ రెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, బొడ్డు గంగయ్య, నజీర్, యువజన కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్, మేకల మల్లేశం, హనుమండ్ల అజయ్ రెడ్డి, ప్రసాద్, సంతోష్, కత్తి నరేష్, పాపిరెడ్డి, పిడుగు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొని మహానేత చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు..పేదల ఆశాకిరణం..రైతు బాంధవుడు.. జోహార్ వైఎస్సార్ అంటూ నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

ఎస్.ఐ.ఆర్. నమోదు ప్రక్రియను పరిశీలించిన

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని 37 వార్డులో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, బి.ఎల్.వో లు మరియు తదితరులు పాల్గొన్నారు.



జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ ముగింపు.

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

మూడవ జోన్ పరిధిలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి యూనిట్లకు సంబంధించిన డ్యూటీ మీట్ బుధవారం ముగిసింది.పోలీస్ సిబ్బందికి వృత్తిపరమైన నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం పరిశోధనా సామర్థ్యాలను పెంపొందించే జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలలో అధికారులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫోరెన్సిక్ సైన్స్, ఇన్వెస్టిగేషన్ లాస్, ఫింగర్ ప్రింట్ సైన్స్, సైబర్ అవగాహన, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ , వివిధ రకాల సెర్చ్ ఆపరేషన్లతో కూడిన మొత్తం 21 విభాగాలలో సిబ్బందికి కఠినమైన పరీక్షలు నిర్వహించారు. ఈ డ్యూటీ మీట్ ద్వారా పోలీస్ శాఖలో పరిశోధనా ప్రమాణాలను పెంచడం, అత్యాధునిక సాంకేతికతపై అవగాహన కల్పించడం సిబ్బందిలో దాగి ఉన్న ఉత్తమ ప్రతిభను గుర్తించడం ప్రధాన ఉద్దేశంగా ఈ పోటీలు కొనసాగాయి.ఈ పోటీలలో వివిధ విభాగాల వారీగా అత్యంత ప్రతిభ కనబరిచిన విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి ఆరు ప్రధాన విభాగాలైన ఫోరెన్సిక్ సైన్స్ (లిఖితపూర్వక పరీక్ష), క్రైమ్ ఇన్వెస్టిగేషన్ !! క్రిమినల్ లాస్, మెడికో లీగల్ టెస్ట్, లిప్టింగ్ !! ప్యాకింగ్ ఆఫ్ ఎగ్జిబిట్స్, ఫింగర్ ప్రింట్స్ సైన్స్ లలో ఇన్స్పెక్టర్లు ఎమ్. సంపత్ కుమార్ (కామారెడ్డి), ఎ. ప్రదీప్ కుమార్ (కరీంనగర్), కె. నాగేశ్వరరావు (రాజన్న సిరిసిల్ల) లతో పాటు ఎస్.ఐ. ల విభాగంలో బి. వంశీకృష్ణ (కరీంనగర్), వి. రఘుపతి (సిద్దిపేట), ఎన్. రమాకాంత్ (రాజన్న సిరిసిల్ల), ఐ. భార్గవ్ (కామారెడ్డి), జి. నరేందర్ రెడ్డి (కరీంనగర్), వి. లక్ష్మణ్ (రాజన్న సిరిసిల్ల) ఉత్తమ ప్రతిభ కనబరిచారు.పోలీస్ పోర్ట్రెట్ అబ్జర్వేషన్ టెస్ట్ విభాగాలలో సిద్దిపేటకు చెందిన ఎ.ఎస్.ఐ. వి. మధుసూదన్ ప్రథమ స్థానంలో నిలవగా, పోర్ట్రెట్ లో కామారెడ్డికి చెందిన కానిస్టేబుల్ ఎస్. లక్ష్మీనారాయణ గౌడ్, అబ్జర్వేషన్ లో కరీంనగర్ కు చెందిన కానిస్టేబుల్ పి. భార్గవ్ తదుపరి స్థానాలు దక్కించుకున్నారు.రక్షణ , శోధన విభాగాలలో కామారెడ్డికి చెందిన పి. రాంచంద్రం వెహికల్ సెర్చ్, రూమ్ సెర్చ్ లలో అగ్రస్థానంలో నిలిచారు. వెహికల్ సెర్చ్ లో రాజన్న సిరిసిల్లకు చెందిన పి.సి. ఎ. హరీష్, రూమ్ సెర్చ్ లో కామారెడ్డికి చెందిన ఆర్.ఎస్.ఐ. పి.ఎన్. సాయి ప్రసన్న ప్రతిభ చాటారు. గ్రౌండ్ సెర్చ్ లో కానిస్టేబుళ్లు కరీంనగర్ కు చెందిన డి. ఎల్లయ్య, సిద్దిపేటకు చెందిన ఎన్. నగేష్ విజేతలుగా నిలిచారు. యాక్సెస్ కంట్రోల్ లో కూడా కానిస్టేబుళ్లు కామారెడ్డికి చెందిన ఎస్. వెంకటేష్, మెదక్ కు చెందిన కె. సిద్ధి రాములు ప్రతిభ కనబరిచారు.ట్రాకింగ్ విభాగంలో మెదక్ కు చెందిన బి. మహేష్, సిద్దిపేటకు చెందిన జి. శంకర్ విజయాలు సాధించారు. పేలుడు పదార్థాల గుర్తింపు శోధనలో రాజన్న సిరిసిల్లకు చెందిన కె. కిరణ్, సిద్దిపేటకు చెందిన పి. వెంకటేష్,నార్కోటిక్స్ విభాగంలో మెదక్ కు చెందిన ఇ. శ్రవణ్ కుమార్, సిద్దిపేటకు చెందిన పి. అజయ్ తమ నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు.సాంకేతిక విభాగాల విషయానికి వస్తే, కంప్యూటర్ అవేర్‌నెస్, ఆఫీస్ ఆటోమేషన్ లలో మెదక్ కు చెందిన ఎస్. సతీష్ కుమార్, సిద్దిపేటకు చెందిన యు. భాస్కర్, కరీంనగర్ కు చెందిన జి. సాగర్ ముందుండగా, ప్రోగ్రామింగ్ ఎబిలిటీలో సిద్దిపేటకు చెందిన పి. రమేష్, రాజన్న సిరిసిల్లకు చెందిన జి. రాజశేఖర్ విజేతలుగా నిలిచారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ లో సిద్దిపేటకు చెందిన ఎ. హరికృష్ణ ప్రథమ స్థానం సాధించారు. చివరగా, పోలీస్ ఫోటోగ్రఫీ పోటీలో కరీంనగర్ కు చెందిన ఎ.ఆర్.పి.సి. బి. మల్లేష్, మెదక్ కు చెందిన ఎన్. శ్రీధర్ గౌడ్ విజయం సాధించగా, పోలీస్ వీడియోగ్రఫీ పోటీలో మెదక్ కు చెందిన ఎన్. శ్రీధర్ గౌడ్ ప్రథమ స్థానంలో, కరీంనగర్ కు చెందిన కె. మల్లేష్ ద్వితీయ స్థానంలో నిలిచారు. డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరిచిన విజేతలందరినీ పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇక్కడ ప్రథమ స్థానాల్లో నిలిచిన విజేతలు త్వరలో జరగబోయే "రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్" లో జోన్॥ తరపున ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్ జి, వేణుగోపాల్, వెంకటస్వామి, ఇతర జిల్లాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



సర్ లోపాలను గుర్తించి సరి చేయండి

జూమ్ సమావేశంలో పార్టీశ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి దిశానిర్దేశం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సర్) పై అప్రమత్తంగా ఉంటూ లోపాలను గుర్తించి సరిచేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన కాంగ్రెస్ పార్టీకి చెందిన బీఎల్ఏలు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ ప్రక్రియ లో అర్హుడి ఒక్క ఓటు కూడా తొలగింపునకు గురి కాకూడదని, అలాగే అనర్హుడి పేరు కూడా చేరకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.బీఎల్ఏలతో కలిసి ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన సూచించారు. పేర్లలో అక్షర దోషాలు, వయసు, చిరునామా, ఫోటో తప్పులు, డూప్లికేట్ ఎంట్రీలు, మృతుల పేర్లు, షిఫ్ట్ అయిన వారి పేర్లు వంటి సాంకేతిక లోపాలను వెంటనే



గుర్తించి ఫారం6,7,8 ద్వారా సరిచేయాలన్నావు, కొత్తగా పేర్ల నమోదుకు ప్రత్యేకంగా కృషి చేయాలని డాక్టర్ కవ్వంపల్లి పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అర్హుల పేర్లను తొలగించే కుట్రలను భగ్నం చేయాల న్నారు.ఇది కేవలం ఓటరు జాబితా కాదు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి పునాది అని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. అందరం సమన్వయంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ జూమ్ సమావేశంలో మానకొండూర్ నియోజకవర్గ బీఎల్ఏల కోఆర్డినేటర్ బండారి రమేశ్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు సునిల్, లింగాల శ్రీనివాస్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్ లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల కేంద్రంలో ఆల్ఫోర్స్ కళాశాలల చైర్మన్,కాంగ్రెస్ నేత వుట్కూరి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని ఈదులగట్టెపల్లి మాజీ ఎంపిటిసి సభ్యుడు,వివిన్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి పెండ్యాల రాంరెడ్డి ఆధ్వర్యంలో పల్లె స్టేజ్ వద్ద ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి పంపిణీ చేవట్టారు. ఈ సందర్భంగా పెండ్యాల రాంరెడ్డి మాట్లాడుతూ.. నరేందర్ రెడ్డి ఎన్నో ఏళ్లుగా వివిధ ప్రాంతాల్లో ఆల్ఫోర్స్ కళాశాలలను స్థాపించి లక్షలాది మంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నారని తెలిపారు.వివిన్ఆర్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నారని తెలిపారు.నరేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ మందల మహిపాల్ రెడ్డి,గాజర్ల మల్లారెడ్డి,అరుణ్ రెడ్డి, రాయినేని లక్ష్మయ్య,గసిగంటి సంపత్,జిల్లెల్ల సంపత్ యాదవ్,యువకులు పాల్గొన్నారు



సౌకర్యాలు అలంకారప్రాయమేనా ?

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిరుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఓ పెట్రోల్ బంకులో కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని పెట్రో వినియోగదారులు ప్రభాతవార్తతో అంటున్నారు. వాహనాల్లో గాలి నింపేందుకు సౌకర్యాలు ఉన్నట్టుగా కనిపిస్తాయి కానీ వాడుకలోకి వచ్చేసరికి ఎటువంటి ఉపయోగం లేదని అంటున్నారు. పెట్రో వినియోగదారులకు కనీస సౌకర్యాలు అందించవలసిన యాజమాన్య నిరక్ష్యం ధోరణి స్పష్టంగా కనిపిస్తున్నట్లు



తెలుస్తోంది. పర్యవేక్షించవలసిన తనిఖీ అధికారులు కూడా పట్టించుకోవడం లేదు అనడానికి పై చిత్రం లోని అలంకారప్రాయమే ఇందుకు ఉదాహరణకు చెప్పుకోవచ్చు. లక్షలాది రూపాయల వ్యాపారం చేసే యజమాన్యం పెట్రో వినియోగదారులకు

కరీంనగర్ వార్త



పారమితలో హౌస్ ల ప్రారంభోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హౌస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమాలను పాఠశాలల అధినేత డా: ఇ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి బుధవారం ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షణలో భాగంగా మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో



ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ విద్యాసంవత్సర ప్రారంభంలోనే విద్యార్థులలో నైపుణ్యాలు,భాద్యతాయుతంగా భవిష్యత్తుకు తగిన విధంగా తయారవడానికి పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హౌస్ సిస్టంతో విద్యార్థులను చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్, అనే పేర్లతో గ్రూపులుగా సిద్ధం చేసి ఒక్కొక్క గ్రూపుకు ఒక విద్యార్థి నాయకున్ని ఎంపిక చేసి విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచే కార్యక్రమాన్ని పాఠశాలల అధినేత ప్రారంభించారు. ఈ సంధర్భంగా విద్యార్థులు చేసిన కవాతు,సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. ఈ సంధర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి విద్యాసంవత్సరం విద్యార్థులు చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్, అనే పేర్లతో హౌస్ లు (బృందాలు) గా ఏర్పడి విద్యా విషయాలలో , ఆటలు పాటల విషయాలలో, సాంస్కృతిక అంశాలలోగాని పోటీపడం జరుగుతుందన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ, పట్టుదల, పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు ఏర్పరచుకుని వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటారనీ తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్ , వినోద్ రావు,వి.యు.యం.ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, బాలాజీ, కవిత,ప్రసాద్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

గత 36 సంవత్సరాలుగా నరేందర్ రెడ్డి విద్యారంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని, వారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అభిమానులు కరీంనగర్లోని వివిధ ప్రదేశాల్లో వేడుకలు బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధింపచేస్తూ, భారతదేశంలోని ప్రతిసాత్మక విద్యాసంస్థల్లో స్థిరపరుస్తూ ఉత్తమమైన స్థానాలు సీట్ల కేటాయింపుతో అత్యుత్తమ స్థానాన్ని కైవసం చేసుకోవడం వారికే సొంతమని హర్షం వ్యక్తం చేశారు.సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించినటువంటి నరేందర్ రెడ్డి నేడు తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి ఐకాన్ గా మారడం వారి కష్టానికి ప్రతిఫలమని, వారి కృషికి అద్భుతమైన ఫలితమని పేర్కొన్నారు. రాజకీయాల్లో సైతం తన ముద్ర వేసుకుంటూన్నారని తెలిపారు.కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిమ్ ఫహద్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ చౌక వద్ద కేక్ కటింగ్, ఎన్ ఎస్ యూ ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ ఆధ్వర్యంలో కమాన్ సమీపాన అన్నదానం, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మునిగంటి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ దగ్గర అన్నదానం చేశారు.అదే విధంగా మీఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు సైతం వివిధ ప్రదేశాల్లో స్వచ్ఛందంగా కార్యక్రమాలను నిర్వహించి వారి అభిమానాన్ని చాటుకున్నారు...



ఆస్తి రాసిస్తే అడివి పాలు...
కన్న కొడుకే కాలయముడు
-- వృద్ధ దంపతుల దయనీయ స్థితి...!

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

చెట్టు పెంచి చేదోడు అనుకుంటే... అదే చెట్టు గొడ్డలి రంపమైంది అన్నట్లుగా ఉంది ఆ వృద్ధ దంపతుల పరిస్థితి. జీవితాంతం కష్టపడి, రెక్కలు ముక్కలు చేసుకుని పెంచిన కొడుకే వృద్ధాప్యంలో తమకు శాపంగా మారాడని ఆ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. అనారోగ్యంతో బాధపడుతున్న తమను కనీసం మనుషులుగా కూడా చూడకుండా ఇల్లు వెళ్లగొట్టి, ఆస్తిని తన పేరిట రాయించుకొని రోడ్డున పడేశాడని ఆరోపించారు.



ఉండటానికి ఇల్లు లేదు కానీ.. ఊరంతా నా చుట్టాలే అన్న చందంగా, నాడు గ్రామంలో గౌరవంగా బతికిన ఆ దంపతులు, నేడు రోజువారీ ఖర్చులకు, కడుపునిండా కూటికి కూడా డబ్బు లేక చివరకు భిక్షాటన చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మికుంట మండలం పాతర్లపల్లి గ్రామానికి చెందిన కొడారి ఐలు కొమురయ్య సింగరేణిలో ఉద్యోగం చేసి, రిటైరయ్యాక సంపాదించిన డబ్బుతో ఆరెకరాల భూమి, ఇల్లు కొనుగోలు చేసి భార్య ఓదెమ్మ, కొడుకు రమేష్‌తో కలిసి జీవించేవాడు. అయితే నాలుగేళ్ల క్రితం తల్లి ఓదెమ్మకు క్యాన్సర్ సోకితే, ఆమె చికిత్స కోసం చేసిన... 4 లక్షల అప్పు తీర్చడానికి ఒక ఎకరం భూమి అమ్మితానన్న తండ్రిపై కొడుకు రమేష్ బంధువులతో కలిసి దాడి చేసి ఇల్లు వెళ్లగొట్టాడు. కన్నబిడ్డల దగ్గరకు వెళ్లినా అక్కడికి వచ్చి గొడవలు చేస్తూ, పోలీస్ స్టేషన్ కౌన్సిలింగ్‌లో కుదిరిన ఒప్పందాన్ని కూడా ధిక్కరిస్తూ, భూమి కొనేవారిని బెదిరిస్తూ క్రూరంగా ప్రవర్తించాడు. నాడు ఆస్తిపాస్తులతో గౌరవంగా బతికిన ఆ వృద్ధ దంపతులు, నేడు కొడుకు వేధింపులు భరించలేక హుజూరాబాద్ మండలం దమ్మక్కపేటలోని బంధువుల ఇంట్లో తలదాచుకుంటున్నారు. వృద్ధుడికి వచ్చే 2,000 పెన్షన్ భార్య మందుల ఖర్చుల (3,000)కు కూడా సరిపోకపోవడంతో, వ్యాధిగ్రస్తురాలైన తన భార్యను బతికించుకోవడం కోసం ఆ వృద్ధ తండ్రి తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామాల్లో భిక్షాటన చేస్తూ కన్నీటి పర్యంతమవుతున్నాడు. స్థానికులు కొందరు బియ్యం, వస్తువులు ఇస్తూ సాయం చేస్తుండగా, అవసాన దశలో కన్నవారిని రోడ్డున పడేసిన ఇలాంటి నిర్దయుడైన కొడుకుపై కఠిన చర్యలు తీసుకుని, వృద్ధ దంపతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్నపల్లిలోని వైఎస్ విగ్రహానికి కాంగ్రెస్



నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ఎందరో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. వైఎస్ఆర్ బాటలో నడుస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుతామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం
-- మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

మొక్కలు నాటడం వల్లనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని పిలుపునిచ్చారు. బుధవారం



హుజూరాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల మహాత్మా గాంధీ విగ్రహ సమీపంలో వన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ... ప్రస్తుత తరుణంలో పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మొక్కలు నాటడం ఒక యజ్ఞంలా భావించి, ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు పెంచాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించినప్పుడే మనం భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించగలమని పేర్కొన్నారు. అనంతరం ఏసిపి వాసంశెట్టి మాధవి మాట్లాడుతూ... సమాజంలో శాంతిభద్రతలు ఎంత ముఖ్యమో, ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. పెరుగుతున్న కాలుష్యానికి అడ్డుకట్ట వేయాలంటే పెద్ద ఎత్తున వృక్ష సంపదను పెంచాలన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, అవి వృక్షాలుగా మారే వరకు రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ సైనికులుగా మారి ప్రకృతి రక్షణలో భాగస్వాములు కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వాసంశెట్టి మాధవి, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, సిఐ కరుణాకర్, కౌన్సిలర్లు గోస్కుల రాజ్ కుమార్, జున్నుతుల భాస్కర్, వజ్జపల్లి వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి రమేష్ గౌడ్, బొరగాల మొగిలి, నాంపల్లి శ్రీనివాస్, వడ్లూరి శ్రీలేఖ, పంజాల మనోజ్, కో ఆప్షన్ సభ్యులు గొట్టె జమదగ్ని, ఎండి. అలీమ్, ఆలేటి సుశీల, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, నాయకులు బండ నవీన్, ఆశు, సిబ్బంది ప్రతాప రాజు, సుధీర్, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు,ప్రముఖ వ్యాపారవేత్త,కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు అయిత మహేష్ ఇటీవల అనారోగ్యతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతిని చిత్రపటానికి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి,చందా రాజు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతన తహసీల్దార్ సుధాకర్ ను సన్మానించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం సుధాకర్ ను మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ, నూతన బాధ్యతల్లో తహసీల్దార్ సుధాకర్ విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షి చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మున్సిపాలిటీ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్ ఐ భాస్కర్, శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొని నూతన తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



హుజూరాబాద్ వార్త



ఆరోగ్యవంతమైన రేపటి కోసం నులి పురుగుల పై యుద్ధం
-- హుజూరాబాద్‌లో ప్రత్యేక అవగాహన

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

పిల్లల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాది అని, ఆ భవిష్యత్తును కాపాడుకునేందుకు నులిపురుగుల నివారణ అత్యవసరమని వైద్య ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన నులిపురుగుల నివారణ దినోత్సవ సన్నాహక సమావేశంలో అధికారులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఈనెల



13న హుజూరాబాద్ పరిధిలోని 1 నుండి 19 ఏళ్లలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నారు. ఈ విషయాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ వెల్లడించారు. శరీరంలో పోషకాలను నులిపురుగులు పీల్చుకోవడం వల్ల పిల్లలు బలహీనపడతారని, రక్తహీనతతో పాటు శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న హుజూరాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత మాట్లా డుతూ... కేవలం మందులు వేసుకోవడమే కాకుండా, పిల్లల్లో వ్యక్తిగత పరిశుభ్రత అలవాటు చేయాలని కోరారు. ఆహారానికి ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, గోళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించు కోవాలని, బహిరంగ మల విసర్జనను పూర్తిగా నివారించి, పరిశుభ్రమైన వాతావరణాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మధు, జరీనా, విజేందర్ రెడ్డి, సంజీవ్‌తో పాటు పలువురు సీఆర్పీలు, సిబ్బ ంది పాల్గొన్నారు. పిల్లలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కుని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

భారతీయ పేటెంట్ హక్కు సాధించిన డాక్టర్ లింగారెడ్డి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ కాటిపల్లి లింగారెడ్డికి భారత ప్రభుత్వ మేధో సంపత్తి హక్కుల విభాగం భారతీయ పేటెంట్ (ఉత్పత్తి మేధోసంపత్తి హక్కు) ను మంజూరు చేసింది. స్మార్ట్ ఇన్వెంటరీ కంట్రోల్ డివైస్ ఫర్ స్మాల్ బిజినెస్ స్టాక్ అండ్ ఆర్డర్ ఫ్లో మేనేజ్‌మెంట్ అనే ఆవిష్కరణకు లింగారెడ్డి బృందానికి భారతీయ పేటెంట్ లభించింది. చిన్న వ్యాపార సంస్థలలో స్టాక్ (సరుకు) నిర్వహణ, ఇన్వెంటరీ (సరుకు నిల్వల) పర్యవేక్షణ ఆర్డర్ ప్రవాహాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ పరికరం రూపొందించబడింది. ఈ ఆవిష్కరణ ద్వారా మానవ తప్పిదాలు తగ్గడం, స్టాక్ కొరత లేదా అధిక నిల్వలను నివారించడం, వ్యాపార సామర్థ్యాన్ని పెంచడం సాధ్యమవుతుంది. ఇది రియల్‌టైమ్ ఇన్వెంటరీ సమాచారాన్ని అందించడం ద్వారా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. ఈ సాంకేతిక ఆవిష్కరణ, రిటైల్ దుకాణాలు, టోకు వ్యాపారులు, మెడికల్ షాపులు, కిరాణా దుకాణాలు, గిడ్డంగులు ఇతర సూక్ష్మ, చిన్న మధ్య తరహా సంస్థలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పేటెంట్ చిన్న వ్యాపారాల డిజిటల్ రూపాంతరానికి స్మార్ట్ వ్యాపార నిర్వహణకు తోడ్పడుతుంది. దీనివల్ల స్టాక్ కదలికలు, ఇన్వెంటరీ నవీకరణలు ఆర్డర్ ప్రాసెసింగ్‌కు సమర్థవంతమైన కార్యాచరణ విధానం రూపొందించబడింది. ఈ పేటెంట్ సాంకేతికత ఆధారిత వినూత్న పరిష్కారాల ద్వారా చిన్న వ్యాపారాల అభివృద్ధికి దోహద పడుతుంది. ఈ పేటెంట్ అభివృద్ధిలో, ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ ఫ్లోచార్ట్ రూపకల్పన అభివృద్ధి లో డాక్టర్ లింగారెడ్డి కీలక భూమికను నిర్వర్తించారు. డాక్టర్ లింగారెడ్డి ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజూరాబాద్ లో వాణిజ్య శాస్త్ర సహాయ ఆచార్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు. భారతీయ పేటెంట్ పొందిన లింగారెడ్డి ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా దేవి, సహచర అధ్యాపకులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, అభినందించారు.



పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత వైఎస్ఆర్‌దే

అంతర్గాం, ప్రభాత వార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై ఎస్ ఆర్ కే దక్కుతుందని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం అంతర్గాం మండల కేంద్రం లోని ప్రధాన కూడలి వద్ద దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ 77వ జయంతి ని ఘనంగా నిర్వహించి వై ఎస్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఈ మేరకు మాట్లాడారు. 2003లో రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు పాద యాత్ర నిర్వహించిన వై ఎస్ ఆర్ 2004 లో అధికారం చేపట్టిన వెంటనే రైతు సంక్షేమా న్ని దృష్టి పెట్టుకొని తన మొట్టమొదటి సంతకాన్ని ఉచిత విద్యుత్ పథకం అమలు పై పెట్టారని కొనియాడారు. రాజకీయమంటే అధికారం కాదని ప్రజల జీవితాలలో వెలుగులు నింపే అవకాశం అని నమ్మిన వై. ఎస్. ఆర్. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషిచేస్తూ 108,విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ లాంటి పథకాలను అమలు చేసిన ఘనత వై ఎస్ ఆర్ కే



దక్కుతుందని పేర్కొన్నారు.వై ఎస్ ఆర్ దయ తోనే బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఇంజనీరింగ్, డాక్టర్ లాంటి ఉన్నత చదువులు చదివారని గుర్తు చేశారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, పెండ్రు హనుమాన్ రెడ్డి, సర్పంచ్ లు గాదె స్రవంతి సుధాకర్, కొలిపాక చంద్రా రెడ్డి, అంగోతు రవి నాయక్, జాడి లోకేష్, జూల లింగయ్య, బోడకుంట సంతోష్, గజ్జెల నాగరాజు, లగిశెట్టి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక స్థిర ఆదాయం

ప్రభుత్వ సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: పామాయిల్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక స్థిర ఆదాయం లభిస్తుందని అధికారులు తెలిపారు. బుధవారం పెద్దపల్లి మండలంలోని నిట్టూరు శివారులోని గిరినేని సంపత్ రావు ఆరు ఎకరాల భూమిలో మండల ఉద్యాన విస్తరణ అధికారి రాము పామాయిల్ మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పామాయిల్ సాగు చేసే రైతులు ముందుకు రావాలని, ప్రభుత్వం అందించే సబ్సిడీలను వినియోగించు కోవాలని కోరారు. తోటల నిర్వహణ, దిగుబడుల పెంపు యాజమాన్య పద్ధతులు, నీటి నిర్వహణ, తెగుళ్లు, పోషకాల లోపాల నివారణ పై సాంకేతిక సూచనలు అందించారు. ప్రస్తుతం సాగులో ఉన్న ఆయిల్ పామ్ తోటలను పరిశీలించి రైతులు అనుసరిస్తున్న మెరుగైన సాగు విధానాలను అభినందించారు. పెద్దపల్లి మండలంలో ఇప్పటికే చాలామంది రైతులు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. పామాయిల్ పంట రైతులకు



దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయక పంట అని, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, కంపెనీల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మరింత విస్తీర్ణంలో సాగు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్, వరి రైతులు, పామాయిల్ రైతులు పాల్గొన్నారు.

రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కుదించే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి మహిళా సంఘాల ద్వారా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఎంఈఓ, డీఈఓ పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేసి జీఓ 7, 8, 9లను రద్దు చేయాలని కోరారు. అలాగే ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌లు, ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థి సంఘాల ఎన్నికల నిర్వహణ, విద్యాహక్కు చట్టం అమలు, కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలు వంటి డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.డిమాండ్ల సాధనకు జులై 10న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, యువత, ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి పల్లె హర్షతో పాటు రామగిరి రాజ్‌కుమార్, ప్రవీణ్, సందీప్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి

ఏఐఎస్ఎఫ్ నాయకుల పిలుపు



సుల్తానాబాద్, ప్రభాతవార్త: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జులై 10న నిర్వహించే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్నకొండ సాయి ఆజాద్, జిల్లా కార్యదర్శి

వైయస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ, ఆయన ప్రజా సంక్షేమ దృక్పథం, రైతు పక్షపాత విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను పలువురు నాయకులు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి , వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు డైరెక్టర్లు ఎనగంటి రవి గారు, దాగటి రామచంద్రం గారు, ఉప సర్పంచ్ గోలి సుధాకర్ మాజీ సర్పంచ్ మాదాసు సతీష్ గారు, మాజీ ఎంపీటీసీ పొట్టలా నర్సయ్య వార్డ్ సభ్యులు పొట్టల కవితనర్సయ్య అనితఅన్వేష్ డీలర్ సురేష్, మునీర్ అంకుస్ యూత్ కాంగ్రెస్ నాయకులు శివ రామ కృష్ణ తాండ్ర కృష్ణ, రహీం తదితరులు పాల్గొన్నారు.



ఉద్యాన పంటల సాగును విస్తరించి అధిక ఆదాయం పొందాలి

జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: ఉద్యాన పంటల సాగును విస్తరించి అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి జిల్లాలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సమీకృత ఉద్యానాభివృద్ధి మిషన్ ఎమఐడీహెచ్ పథకం కింద కూరగాయలు, పూల పంటలు, పసుపు సాగు, మల్చింగ్ షీట్లకు సబ్సిడీ అందజేస్తున్నట్లు బుధవారం తెలిపారు. అలాగే సూక్ష్మ నీటిపారుదల పథకం ద్వారా డ్రిప్, స్ప్రింక్లర్ నీటిపారుదల వ్యవస్థల ఏర్పాటుకు కూడా సబ్సిడీ కల్పిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన రైతులు తమ గ్రామ పరిధిలోని సంబంధిత హార్టికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ హెచఈఓ లేదా హార్టికల్చర్ ఆఫీసర్ హెచఓ ను సంప్రదించి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో జిరాక్స్ ప్రతులతో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. రైతులు ఈ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉద్యాన పంటల సాగును విస్తరించి అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

రామగుండం ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ బి రాజేశ్వరరావు

కాలేజీ విద్యార్థులకు రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రామగుండం ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ బి రాజేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక శారద నగర్ లో గల గవర్నమెంట్ గర్ల్స్ కాలేజీలో రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం, ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ బి రాజేశ్వరరావు మాట్లాడుతూ కాలేజీలో ఉన్న విద్యార్థులకు ట్రాఫిక్ పై పూర్తి అవగాహన కల్పించారు. టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఫోర్ వీలర్ వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని చెప్పారు. వాహనానికి సంబంధించిన పత్రాలను ఎల్లప్పుడూ కలిగి ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనం నడపరాదని, సిగ్నల్ జంప్ లు, రాంగ్ రూట్ ప్రయాణాలు, త్రిబుల్ రైడింగ్ లాంటివి చేయవద్దని హెచ్చరించారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి హరి శేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ దాసరి కల్పన, ఇన్చార్జ్ ఎన్ రాజేందర్, ట్రాఫిక్ సిబ్బంది, కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక

జూలపల్లి ప్రభాతవార్త:



జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామంలో బుధవారం శ్రీ రామ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో దారీ మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు పుల్లూరి కృపాకర్ రావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీ లో అధ్యక్షులుగా సుంకే మధు,ఉప అధ్యక్షులుగా గుమ్మడి హరీష్,జనరల్ సెక్రెటరీగా కటికి రెడ్డి రమేష్,ముఖ్య సలహాదారులు గా గుమ్మడి శ్రీనివాస్,ఐత శేఖర్,అంగరి సంపత్,అబెంగుల యాదయ్య,సుంకే సత్యనారాయణ ,మొగురం రాజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఓదెలలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో ముదిరాజు కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి బోనాల కార్యక్రమాన్ని బుధవారం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డప్పు చప్పుల మధ్యలో శివసత్తుల పూనకాలతో భక్తిశ్రద్ధలతో బోనాలను ఎత్తుకొని పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ ముదిరాజ్ ల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి బోనాల ఉత్సవాల సందర్భంగా ముదిరాజ్ కులస్తులకు అలాగే గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని తల్లి దీవెనలు అందరిపై ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మంద కొమురయ్య కార్యదర్శి తుడి సురేష్ కమిటీ సభ్యులు తూడి రాజయ్య పెండం రాములు మంద కృష్ణమూర్తి పసేల్ల స్వామి తుడి ప్రవీణ్ పిట్టల రవీందర్ పెండం ఓదెలు ఇతర కమిటీ సభ్యులు సంఘం పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పెద్దమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు

ఘనంగా వై ఎస్ ఆర్ జన్మదిన వేడుకలు

నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించిన మహానుభావులు

కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా చొప్పదండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యం లో వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ గ్రామ సర్పంచ్ లు గన్ను శ్రీనివాస్ రెడ్డి, చొక్కాల తిరుపతి, మడిపెల్లి సంజీవ్, లింగాల ఆనంద్, కౌన్సిలర్స్ గుర్రం రాజేందర్ రెడ్డి గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, కొట్టే సునిత అశోక్, వడ్నూరి అనుష శ్యామ్ సుందర్, కనుమల్ల రాజశేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు వొళ్లల కృష్ణహరీ, మునిగాల సుధాకర్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కొట్టే చందు, గ్రామ శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి సహాయ నిధి తెలంగాణ రాష్ట్రంలో ఒక వరం లాంటిదని, అలాంటి ముఖ్యమంత్రి సహాయ నిధికి పార్టీలకతీతంగా చొప్పదండి నియోజకవర్గం లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా కృషి చేస్తున్నారని కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 50 మంది లబ్ధిదారులకు చెక్కులను శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుదారులకు ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన రిలీఫ్ ఫండ్ ను మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి చేస్తున్నారని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నాను. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మునిసిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్నూరి అనూష శ్యాంసుందర్, ఒలుగుత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, సర్పంచులు గన్ను శ్రీనివాస్ రెడ్డి, చుక్కల తిరుపతి, సంజీవ్, లింగాల ఆనంద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

రామడుగు, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వం లో చొప్పదండి నియోజక వర్గ అభివృధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకి చెందిన రామడుగు మండలం షానగర్ సర్పంచ్ గునుకొండ శైలజ మాజీ సర్పంచ్ అశోక్, వారితో పాటు వార్డ్ సభ్యులు కొత్త రమ్యకృష్ణ, పార్లపల్లి సురేష్, పార్లపల్లి నరేష్ ,మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొత్త అనిల్ చిరుత శ్రీధర్, మిణుకుల వెంకటేష్, బేతి చిరంజీవి, గోలి మునిధర్ , రాం కార్యకర్తలతో కలిసి బుధవారం నాడు గంగాధర ప్రజా భవన్ లో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, సర్పంచ్ లు అనంత రెడ్డి మాజీ సర్పంచ్ లు కోల రమేష్, బాలా గౌడ్ , నర్సింగం మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు.

ఓటర్ల లీ సర్వే లో బి ఎల్ ఒ లకు ప్రజలు సహకరించాలి

తహసీల్దార్ నవీన్ కుమార్

చొప్పదండి,ప్రభాతవార్త:



తెలంగాణలో భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) డోర్‌టుడోర్ ఓటర్ల సర్వే ముఖ్య ఉద్దేశ్యం ఓటర్ల జాబితాలో మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను తొలగించి, దోషరహితమైన తుది ఓటర్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని తహసీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు. ఈ ఇంటింటి సర్వే బూత్ స్థాయి అధికారుల (బి ఎల్ ఒ లు) ద్వారా జరుగుతోందని, మీ బాధ్యత, అధికారులు ఇంటికి వచ్చినప్పుడు మీ ఓటరు వివరాలను, ఫొటోను సరిచూసుకుని, అందులో సంతకం చేసి వారికి అందించాలని బుధవారం జరిగిబూతులేవల్ అధికారుల సమావేశంలోతహసీల్దార్ పొనగంటి నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, కొట్టే సునీత అశోక్, మున్సిపల్ కమీషనర్ నాగరాజు, ఎం పి డి ఒ వేణుగోపాల్, కొండగట్టు ఆంజనేయస్వామి ఉత్సవ కమిటీ అధ్యక్షులు, ఇప్ప శ్రీనివాసరెడ్డి, డి టి ఎన్నికలు రిశ్మా గిర్దావార్లు త్రిపాల్ సింగ్, రహీమ్, జి పి ఒ లు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

రామడుగు ప్రభాతవార్త



రామడుగు మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు హరీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జవాజి హరీష్, కాంగ్రెస్ పార్టీజిల్లా ఉపాధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ కోల రమేష్, సైన్న నర్సింగ్గం, బాల గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం మనీష్, పొన్నం మల్లేశం, పొన్నం సత్తయ్య, ఆసిఫ్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

అనాథ వివాహానికి ఆర్థిక సహాయం

చొప్పదండి,ప్రభాతవార్త:



చిన్నతనంలోనే తల్లి తండ్రి ని కోల్పోయిన చొప్పదండి పట్టణానికి చెందిన శ్రీగాధ అక్షి త వివాహం బుధవారం జరగగా చొప్పదండి పట్టణం లోని 11వార్డు కు చెందిన ఘనవేని శ్యామ్ 50వేల రూపాయలను పెళ్లి పందిట్లో అక్షి త దంపతులకు అందజేశారు. ఈ మేరకు పట్టణానికి చెందిన శ్రీగాధ కోటయ్య కవిత తల్లి దండ్రులు మరణించడం తో అక్షి త అనాథ అయింది. అనాథ అక్షి త కు తాము ఉన్నామంటూ శ్యామ్ 50వేల రూపాయలను అక్షి త పెళ్ళిలో అందజేయటం పట్ల పెళ్ళికి హాజరైన వారు శ్యామ్ ను అభినందించారు.

ఘనంగా "పోలీస్ మీ కోసం" కార్యక్రమం

40 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన

కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం

రామడుగు, ప్రభాతవార్త :

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామడుగు మండలం లోని వెలిచాల గ్రామం లో బుధవారం పోలీస్ మీ కోసం... అవగాహన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన 40 సీసీటీవీ కెమెరాలను పోలీసు కమిషనర్ గౌస్ ఆలం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పోలీస్ కమీషనర్, శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను వివరించారు. వెలిచాల గ్రామంలో పాత కెమెరాల స్థానంలో నలభై అధునాతన సాంకేతికతతో కూడిన కొత్త సీసీటీవీ కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామం, పట్టణం, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి మూల సీసీటీవీ నిఘా నీడలోకి తీసుకురావడమే పోలీసుల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కమిషనరేట్ పరిధిలో లోపాలను అధిగమిస్తూ మరో 700 కొత్త కెమెరాలను అమర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల వాటి వల్ల జరిగే నష్టాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, యువత ఆన్‌లైన్ గేమింగ్ బారిన పడి ఆత్మహత్యలకు పాల్పడటం లేదా డబ్బులు నష్టపోవడం వంటి ఘటనలు కరీంనగర్ జిల్లాలో కూడా వెలుగు చూస్తున్నాయని, ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.అలాగే యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల అలవాట్లకు దూరంగా ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో వీటి సరఫరా, వాడకంపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు డయల్ 100 ద్వారా తెలియజేయాలని పిలుపునిచ్చారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. వాహనదారులు, ప్రయాణికులు బాటసారుల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సదస్సు ద్వారా వివరించారు.రహవీర్ పథకం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి వారి ప్రాణాలు కాపాడితే ప్రభుత్వం అందించే 25 వేల రూపాయల పథకాన్ని గూర్చి అవగాహనా కలిపించారు. సీసీటీవీల ఏర్పాటుకు సహకరించిన, స్థానిక సర్పంచ్ వీర్ల నర్సింగ రావు, గ్రామ ప్రజాప్రతినిధులకు, అలాగే గ్రామ ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్, రామడుగు ఎస్సై రాజు స్థానిక సర్పంచ్ వీర్ల నర్సింగ రావుస్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రైతు రాజ్య స్థాపనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వేములవాడలో ఘనంగా రైతు సంబురాలు

వేములవాడ, ప్రభాతవార్త:

రాష్ట్రంలో రైతు రాజ్యం స్థాపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సంబురాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోందని అన్నారు. రైతు భరోసా నిధుల




విడుదలతో సాగు పెట్టుబడుల భారం తగ్గి, రైతులకు ఆర్థికంగా ఎంతో ఊరట లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రైతుల సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.

పేద ప్రజల ఆరాధ్య దైవం వైఎస్.రాజశేఖర్ రెడ్డి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



పేద ప్రజల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను వేములవాడ పట్టణంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రాజన్న ఆలయం నుంచి బ్రిడ్జీ వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌తో వేములవాడకు చక్కటి అనుబంధం ఉందన్నారు. ప్రజా పథంలో భాగంగా మల్యాల గ్రామంలో 1737 కోట్లతో ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి ప్రాజెక్ట్ నిర్మించారని, 2009లో రుద్రంగి, జోగాపూర్, చందుర్తి ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మళ్లీ కలికోట సూరమ్మ చెరువు, మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. వైఎస్ఆర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పాటు పాడాలని పిలుపునిచ్చారు.

కోనరావుపేటలో వైఎస్సార్ జయంతి

ఘనంగా రైతు భరోసా సంబరాలు

ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేట మండల కేంద్రంలో బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం ఆధ్వర్యంలో రైతు సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు, ముఖ్యంగా రైతులు మరియు పేదల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీని రెండుసార్లు అధికారంలోకి తీసుకొచ్చిన గొప్ప నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.రైతులకు రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను



విడుదల చేయడం అభినందనీయమని, వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి చేస్తున్నారని కొనియాడారు.రైతు భరోసా నిధులు జమ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బోయిన దేవరాజు క సర్పంచ్ కాశీరాం,నాగభూషణం, సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి ఆత్మ కమిటీ మెంబర్ ధర్మయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సత్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకన్న, ప్రభాకర్, మల్లారెడ్డి సదానందం, మనోజ్,రాస రవి, వినయ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఈవోకు ఘన వీడ్కోలు

వేములవాడ, ప్రభాతవార్త:వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో డిప్యూటీ ఈ వోగా డిప్యూటేషన్‌పై వి ధులు నిర్వహించిన భా స్కర శర్మను దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిష నర్ ఆదేశాల మేరకు తిరిగి వారి మాతృ సంస్థ అయిన యాదాద్రి శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానానికి రిలీవ్ చేశారు. దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి కమిషనర్ ఆదేశాల మేరకు రిలీవింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం భాస్కర శర్మ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి తీర్థప్రసాదం, ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయంలోని మండపంలో స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదంను ప్రొటోకాల్ అధికారి, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఎడ్ల శివ సాయి అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, దేవస్థానం అధికారులు, ఉద్యోగులు పాల్గొని శ్రీ భాస్కర శర్మకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ సేవలకు అభినందనలు తెలిపారు.



బిఆర్ఎస్ సీనియర్ నేత పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపురం 7వ వార్డు కౌన్సిలర్ ఏల్ల శ్రీనివాస్ తండ్రి ఏల్ల రాజయ్య ఇటీవల పాము కాటుతో మరణించాడు. బుధవారం కౌన్సిలర్ ఏల్ల శ్రీనివాస్, అతని కుటుంబాన్ని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి పరామరి శ్రించారు. మృతుడు రాజయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్ రెడ్డి, రాకేష్, గుడిసె దేవరాజు తదితరులున్నారు.



వేములవాడ వార్త

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

చందుర్తి / ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్, రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను చందు ర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వైఎస్, రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ సహకారంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని చేపట్టి పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వానాకాలంలో రైతులకు రైతు భరోసా కింద 7135,77 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలు వేయడంతో సంబరాలు జరిపి హర్షం వ్యక్తం చేశారు, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ మాట్లాడుతూ వైయస్, రాజశేఖర్ రెడ్డి మృతి చెంది 17 సంవత్సరాలైనాప్పటికీ భౌతికంగా మన మధ్య లేకున్నా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలందరూ అనుభవిస్తున్నారని గుర్తు చేశారు, వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిని చందుర్తి మండలానికి తీసుకువచ్చి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపంటి రామస్వామి సర్పంచులు బొజ్జ మల్లేశం, పులి సత్యం, దూది మనిషా శ్రీనివాసరెడ్డి నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, న్యాత నవీన్, సాయి, అజయ్, ప్రణయ్, ఇగోలపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా పాటుపడదాం

సర్పంచ్ బాలాజీ

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, ప్రభుత్వం చేపట్టిన ప్లాస్టిక్ నిషేధాన్ని గ్రామంలో అమలు చేయడానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దామని సర్పంచ్ మిరియల్కర్ బాలాజీ కోరారు. బుధవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని కిరాణా దుకాణాలు, వ్యాపార సంస్థలలో ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలాజీ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వాడుతున్న దుకాణదారులకు నోటీసులు జారీ చేశామన్నారు. ప్లాస్టిక్ భూతాన్ని మన గ్రామం నుంచి తరిమేసేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. ప్లాస్టిక్ సంచులకు బదులు పేపరు జంప దారాలపై తయారు చేసిన సంస్థలను పాడాలని కోరారు. ఈ తనిఖీల్లో ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్,వార్డు సభ్యులు కీసర కావేరి,పొన్నం లక్ష్మి,తంగళ్ళపల్లి సంధ్య , మండల పంచాయతీ అధికారి ఆరిఫ్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

తాడిచెర్ల బొగ్గు బ్లాకు 2ను సింగరేణికి కేటాయించడం చారిత్రక నిర్ణయం

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ఎంతో కీలకం

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎమ్ఎస్ విజయం

ఏరియా ఉపాధ్యక్షులు రౌతు రమేష్ పటేల్

రామగిరి ప్రభాతవార్త



తాడిచర్ల బొగ్గు గని 2 ను సింగరేణికి కేటాయించడం చారిత్రక నిర్ణయం అని దీంతో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కీలకమని ఈ విజయం సింగరేణి కోల్మెన్స్ కార్మిక సంఘ్ బిఎమ్ఎస్ దేనని ఆర్జి 3 ఏరియా ఉపాధ్యక్షుడు రౌతు రమేష్ పటేల్ అన్నారు.సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ నిరంతర పోరాట ఫలితంగా తాడిచెర్ల బొగ్గు బ్లాక్-॥ను సింగరేణికి కేటాయించిన నేపథ్యంలో, బుధవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఆధ్వర్యంలో ఓసిపి టు గని వద్ద అన్ని షిఫ్టుల కార్మికులకు ఉచితంగా తేనేటి విందు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస కార్యకర్తలు కార్మికులతో మమేకమై ఈ చారిత్రాత్మక విజయాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకొని కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.తాడిచెర్ల బ్లాక్ టు ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు సుమారు 277 మిలియన్ టన్నుల బొగ్గు నెలలు సింగరేణికి అందుబాటులోకి రానున్నాయని దాదాపు 1400 మంది కార్మికులకు ఉపాధి ఉద్యోగ భద్రత లభించనున్నదని సింగరేణికి సుమారు 64 వేల కోట్ల రెవెన్యూ సమకూర్చే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ నిరంతర కృషి ఫలితంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచెర్ల బొగ్గు బ్లాక్-॥ను సింగరేణికి కేటాయించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి, అలాగే ఈ నిర్ణయానికి ఆమోదం తెలిపిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్, బిఎంఎస్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి ఉస్కామల్ల వంశీ తదితరులున్నారు.

సీ2 క్వార్టర్లలో సమస్యలు పరిష్కరించండి

జీఎంకు వినతి పత్రం అందజేసిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల సీ2 క్వార్టర్లలో మురుగు నీరు /మురికి నీరు పోవడానికి డ్రైనేజీ నిర్మించాలని ఆర్జీ 3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ కు రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు బుధవారం వినతిపత్రం అందజేశారు. సెంటినరీ కాలనీ సీ2 క్వార్టర్లలో మురుగునీరు పోవడానికి డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని ఆమె తెలిపారు. మా గ్రామమైన రత్నాపూర్ పరిధిలో సింగరేణి సి2 క్వార్టర్స్ ఉన్నాయి. వీటికి సంబంధించి మురికి నీరు / మురుగు నీరు అంతా ప్రెస్ క్లబ్ వెనుకవైపు చేరి భారీగా నిల్వ ఉంటుంది. ఈ మధ్య కాలంలో జిల్లా కలెక్టర్ కూడా పరిశీలించడం జరిగింది. అదే విధంగా సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు తాత్కాలికంగా ఈ నీరు పైపులు వేసి జనరేటర్ ద్వారా తోల గించారు. ఈ మురుగునీరు / మురికినీరు బయటకు వెళ్ల డానికి ప్రత్యేక డ్రైనేజీ నిర్మించాలని కోరారు. క్వార్ట ర్లలో చెట్లు ప్రమాదకరంగా మారాయని, వాటర్ ట్యాంక్ చుట్టు ఫెన్సింగ్ వేయాలని, ప్రహరీ గోడ మరమ్మత్తులు చేయాలనీ, వినాయక మండపం మరమ్మత్తులు చేయాలనీ కోరారు. క్వార్టర్ లలో పలు ప్రాంతాలలో హైమాస్ లైట్ లు వేయాలని కోరారు. రాంనగర్ లో సులబ్ కాంప్లెక్స్ నుంచి దుర్వాసన రాకుండా పనులు చేయించాలని ఆమె కోరారు. జీఎం సానుకూలంగా స్పందించి సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ కు పనులు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సి2 వార్డ్ సభ్యులు బత్తుల రాజమణిరమేష్, జుట్టు యశోదసత్యనారాయణ పాల్గొన్నారు.

ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలి

రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహేష్

రామగిరి ప్రభాతవార్త



ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె మహేష్ అన్నారు. బుధవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమావేశం గ్రామ సర్పంచ్ రెండ్ల శారద కుమారస్వామి అధ్యక్షత బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అనుసరించాల్సిన విధివిధానాలపై అధికారులు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో నమోదు చేయడం, మార్పులు, చేర్పులు, తొలగింపులను నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు,సమన్వయంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిపిఓ తిరుపతమ్మ, కార్యదర్శి శ్రీధర్, వివిధ పార్టీల నాయకులు జాపతి శేఖర్, సైన్న సత్యనారాయణ, రెండ్ల కుమార్, బొంకూరి పోచం, మల్యాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన పిట్టల మొండయ్య ఇటీవల మరణించగా, మృతుని కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని, పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపిపి, లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమోళి, పలువురు బి ఆర్ ఎస్ నాయకులున్నారు.

తాడిచర్ల2 కోల్ బ్లాక్ కేటాయించడంపై హర్షం

ప్రధాని మోడీ, మంత్రి కిషన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి సంస్థకు తాడిచర్ల2 కోల్ బ్లాక్‌ను కేటాయించినందుకు గాను, భారతీయ జనతా పార్టీ రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో రామగిరి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా సంబరాలు నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చిత్రపటాలకు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోల్ బ్లాక్ కేటాయింపుతో సింగరేణి సంస్థ ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల పెద్దపల్లి భూపాలపల్లి జిల్లాలోని యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వేలాది ఉపాధి అవకాశాలు లభిస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ బ్లాక్‌ను ఎటువంటి వేలం ప్రక్రియ లేకుండా నేరుగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఖీదిదిలి) కు కేటాయించింది. దీనికి సంబంధించిన ఫైల్‌పై కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సంతకం చేయడం జరిగిందన్నారు. ఈ గనిలో దాదాపు 182 మిలియన్ టన్నుల నుండి 434 మిలియన్ టన్నుల వరకు బొగ్గు నిల్వలు ఉన్నట్లు అంచనా. దీని ద్వారా ఏటా సుమారు 6 నుండి 10 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఉత్పత్తి సుమారు 4050 ఏళ్ల పాటు కొనసాగే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పెద్దపల్లి మరియు పరిసర జిల్లాల్లో సుమారు 1,200 నుండి 3,000 వరకు ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలియచేశారు. ఈ కేటాయింపు వల్ల సింగరేణి సంస్థ ఆర్థికంగా బలోపేతం అవుతుందని, సంస్థకు రూ.64 వేల కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రాయల్టీ రూపంలో దాదాపు రూ.16 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు, మహిళా అధ్యక్షురాలు రోడ్డ వరలక్ష్మి, కార్యదర్శి కొత్త కమలాకర్, ఓబీసీ అధ్యక్షుడు మైదం సందీప్, బిఎమ్ఎస్ నాయకులు ఎండి జానీ, క్రాంతి, కార్యకర్తలు చిప్పకూర్తి చక్రి, రమేష్, కృష్ణాకర్ తదుతరులు పాల్గొన్నారు.

మంథని వార్త



పూర్తి నష్టపరిహారం చెల్లించే వరకు ఎలాంటి పనులు జరగనివ్వం

మేడిపల్లి రైతులు ఆందోళన

రామగిరి ప్రభాతవార్త



మేడిపల్లి శివారు రైతులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా వారి వ్యవసాయ భూముల్లో జేసీబీతో చేపట్టిన పనులను బుధవారం రైతుల అడ్డుకున్నారు.మాకు రావాల్సిన పూర్తి నష్టపరిహారం చెల్లించే వరకు ఎలాంటి పనులు కొనసాగనివ్వం. మా అనుమతి లేకుండా మా భూములను ఎలా పనులు చేపడతారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల హక్కులను పరిరక్షి స్తూ,నష్టపరిహారం పూర్తిగా చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. అడ్డుకున్న వారిలో కొండు లక్ష్మణ్, బాద్రపు శ్రీనివాస్, బాద్రపు కృష్ణమూర్తి,ఉనగొండ మధుకర్,మండల శంకర్, పనగంటి ప్రశాంత్, మండల శ్రీనివాస్, సాగర్ల తిరుపతి, ఎరుకల బక్కయ్య, భద్రపు రంగయ్య, బర్ల వెంకన్న, తిరుపతి రెడ్డి, తొట్ల మహేష్ పాల్గొన్నారు.

అనారోగ్య బాధితురాలికి రూ.1.25లక్షల మంజూరు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన రత్నం శైలజ అనారోగ్యంతో బాధపడుతూ హైదరా బాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. చికిత్సకు అయ్యే వైద్య ఖర్చుల కోసం మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా సి ఎం ఆర్ ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.1.25లక్షల ఎల్ఓసి మంజూరు అయ్యింది. మంత్రి శ్రీధర్‌బాబు నిమ్స్ ఆసుపత్రి సహాయకుడు హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆమె కుటుంబ సభ్యునికి ఎల్ ఓ సి అందజేశారు. వైద్య ఖర్చులకు ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా బాధితురాలు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండలం లోని అగ్గిమళ్లలో ఇటీవల అనారోగ్యం, ఇతర కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ మంత్రి పరామర్శించారు. అగ్గిమల్ల గ్రామానికి చెందిన ఎనగందుల రాములు, రౌతు రాజయ్య, కొలగాని రాజయ్య ఇటీవల పలు కారణాలతో మృతి చెందగా, వారి కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,మాజీ ఏ ఎం సి చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, మాజీ జిల్లా రైతుబంధు సమితి సభ్యులు ఓరగంటి అశోక్ రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, నాయకులు మారంపెల్లి బాబు,



మ్యాకల లింగారెడ్డి, కొత్త రెడ్డి, కొక్కు ఆంజనేయులు, కొత్త నారాయణ, తడవేని నరేష్, మారం శంకర్, శంకరి రాజేశం, కందుకూరి సత్తయ్య, కోమల జలేందర్, పొనగంటి రత్నం, బొడ్డు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు మహానేత వైఎస్సార్ దూరదృష్టికి నిదర్శనం

ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు మహానేత వైఎస్సార్ దూరదృష్టికి నిదర్శనమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కొనియాడారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, ఔటర్ రింగు రోడ్డు, రాజీవ్ రహదారి లాంటి



మరెన్నో భారీ అభివృద్ధి పనులను అమల్లోకి తీసుకొచ్చి ఆయన రాష్ట్ర రూపురేఖలను మార్చేశారని చెప్పారు. ఇవన్నీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి దూరదృష్టికి, ప్రజా సంక్షేమ పాలనకు చిరస్మరణీయ చిహ్నాలని కొనియాడారు. ఆ మహానేత ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి రాబోయే తరాలకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్లా మల్లయ్య, కౌన్సిలర్స్ గుజ్జుల కుమార్, సుధమల్ల అమ్రేష్, మంథని నర్సింగ్,బొడ్డుపల్లి శ్రీనివాస్ బూతగడ్డ సంపత్, అమెరిశెట్టి సతీష్, టౌన్ ప్రెసిడెంట్ భూషణ వేణి సురేష్ గౌడ్, నల్లాల సురేష్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తాడిచెర్ల2తో సింగరేణికి బంగారు భవిష్యత్

వేలం లేకుండానే బొగ్గు బ్లాక్ కేటాయింపు

182 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిల్వలు

వేల కోట్ల ఆదాయం.. ఉత్పత్తికి దీర్ఘకాలిక భరోసా

ఉపాధి, పారిశ్రామికాభివృద్ధికి కొత్త అవకాశాలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:సింగరేణి కాలరీస్ సంస్థ భవిష్యత్ ప్రగతికి కీలక మలుపు తిప్పే నిర్ణయంగా కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల2 బొగ్గు బ్లాక్ కేటాయింపు నిలిచింది. బహిరంగ వేలం నిర్వహించకుండా నేరుగా ఈ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి అప్పగించడం సంస్థకు ఆర్థికపరంగా, వ్యూహాత్మకంగా పెద్ద ఊరటనిచ్చింది. ఇటీవల బొగ్గు గనుల కేటాయింపులో వేలం విధానం సాధారణంగా అమలవుతున్న తరుణంలో ఈ నిర్ణయం సింగరేణికి ప్రత్యేక ప్రయోజనాన్ని కల్పించింది. వేలంలో పాల్గొని భారీ మొత్తాలు చెల్లించాల్సిన అవసరం లేకపోవడంతో సంస్థకు కోట్లాది రూపాయల నిధులు ఆదా కానున్నాయి. అదే సమయంలో భవిష్యత్ బొగ్గు ఉత్పత్తికి అవసరమైన కీలక వనరును సింగరేణి తన ఆధీనంలోకి తెచ్చుకుంది.తాడిచెర్ల2 బొగ్గు బ్లాక్‌లో సుమారు 182 మిలియన్ టన్నుల జీ8 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నట్లు అంచనా. ఈ స్థాయి నిల్వలు సింగరేణి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు, సిమెంట్, ఉక్కు తదితర పరిశ్రమలకు నాణ్యమైన బొగ్గు సరఫరాలో ఈ గని కీలక పాత్ర పోషించనుంది. దేశంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలు, పరిశ్రమల విస్తరణ నేపథ్యంలో ఈ బొగ్గు బ్లాక్ ప్రాధాన్యం మరింత పెరిగింది. సింగరేణి దీర్ఘకాలిక ఉత్పత్తి వ్యూహంలో తాడిచెర్ల2 కీలక స్థానాన్ని దక్కించుకోనుందని అధికారులు భావిస్తున్నారు.ఈ కేటాయింపులో అత్యంత ప్రాధాన్యమైన అంశం బహిరంగ వేలం లేకపోవడమే. సాధారణంగా బొగ్గు గనుల కోసం నిర్వహించే వేలంలో ప్రభుత్వ రంగ సంస్థలు కూడా భారీ మొత్తాలను వెచ్చించాల్సి వస్తుంది. తాడిచెర్ల2 విషయంలో అలాంటి పరిస్థితి లేకపోవడంతో సింగరేణిపై అదనపు ఆర్థిక భారం పడలేదు. వేలంలో ఖర్చయ్యే నిధులను ఇప్పుడు గని అభివృద్ధి, ఆధునిక యంత్రాల కొనుగోలు, భద్రతా ప్రమాణాల మెరుగుదల, సాంకేతిక పరిజ్ఞానం విస్తరణ వంటి అంశాలకు వినియోగించే అవకాశం లభించనుంది. దీంతో గని అభివృద్ధి వేగవంతమవడంతో పాటు ఉత్పాదకత కూడా పెరిగే అవకాశం ఉంది.ఆర్థికపరంగా చూస్తే తాడిచెర్ల2 బ్లాక్ సింగరేణికి దీర్ఘకాలిక ఆదాయ వనరుగా మారనుంది. గని పూర్తిస్థాయిలో ఉత్పత్తి ప్రారంభించిన తర్వాత బొగ్గు విక్రయాల ద్వారా సంస్థకు వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశముందని అంచనా. మరోవైపు రాయల్టీలు, పన్నులు, ఇతర ప్రభుత్వ ఆదాయాల రూపంలో తెలంగాణ ప్రభుత్వానికి కూడా గణనీయమైన ఆదాయం సమకూరనుంది. బొగ్గు ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ఇది బలమైన పునాదిగా మారే అవకాశం ఉంది.ప్రస్తుతం సింగరేణి నిర్వహిస్తున్న పలు ఓపెన్‌కాస్ట్ గనుల్లో నిల్వలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో తాడిచెర్ల 2 బ్లాక్ సంస్థకు కొత్త ఊపిరిలా మారనుంది. ఇప్పటికే కొనసాగుతున్న గనుల విస్తరణకు ఈ బ్లాక్ దోహదపడటమే కాకుండా, భవిష్యత్‌లో ఉత్పత్తిలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రణాళికలు అమలు చేసేందుకు సహకరిస్తుంది. బొగ్గు డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తిని స్థిరంగా కొనసాగించేందుకు ఇది కీలక ఆధారంగా నిలవనుంది.ఉపాధి కల్పన పరంగా కూడా ఈ ప్రాజెక్టు ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. గని అభివృద్ధి పనులు ప్రారంభమైన తర్వాత ప్రత్యక్షంగా గనుల్లో ఉద్యోగాలు లభించడంతో పాటు రవాణా, యంత్రాల నిర్వహణ, నిర్మాణ పనులు, కాంట్రాక్టు సేవలు, చిన్న వ్యాపారాల ద్వారా పరోక్ష ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరగనున్నాయి. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించడమే కాకుండా పరిసర ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు వేగం పుంజుకునే అవకాశం ఉంది.ఇంధన భద్రత కోణంలో కూడా తాడిచెర్ల2 బొగ్గు బ్లాక్ కేటాయింపు కీలక నిర్ణయంగా విశ్లేషిస్తున్నారు. దేశీయ బొగ్గు ఉత్పత్తిని పెంచి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి ఈ నిర్ణయం బలం చేకూరుస్తుంది. అదే సమయంలో తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి, పారిశ్రామిక రంగాలకు అవసరమైన బొగ్గు సరఫరాను స్థిరంగా కొనసాగించడంలో సింగరేణి పాత్ర మరింత బలపడనుంది.మొత్తంగా తాడిచెర్ల2 బొగ్గు బ్లాక్ కేటాయింపు సింగరేణికి మరో గని దక్కిన ఘటన మాత్రమే కాదు. సంస్థ భవిష్యత్ ఉత్పత్తి, ఆర్థిక స్థిరత్వం, ఉపాధి విస్తరణ, రాష్ట్ర ఆదాయ వృద్ధి, ఇంధన భద్రత వంటి అనేక రంగాల్లో దీర్ఘకాలిక ప్రభావం చూపే వ్యూహాత్మక నిర్ణయంగా ఇది నిలిచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



ధర్మపురి వార్త

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

ప్రభాతవార్త: పెగడపల్లి



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రైతులు, పేదల సంక్షేమం కోసం ఆయన అమలు చేసిన రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఫీజు రీయింబర్స్ మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, జలయజ్ఞం వంటి సంక్షేమ పథకాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు సంధి మల్లారెడ్డి, ఎల్లగొండ కృష్ణ హరి, పూసాల తిరుపతి, మందపల్లి అంజయ్య, ఇస్లావత్ రమేష్ నాయక్, మోకిన పెళ్లి గోపాల్, రవి నాయక్, కొత్త శ్రీనివాస్, చెట్ల కిషన్, చాట్ల ప్రశాంత్, సుంకే దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బుగ్గారంలో లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

బుగ్గారం ప్రభాతవార్త



గ్రామంలో పశువులను లంపి స్కిన్ వ్యాధి ఎల్ ఎస్ డి నుండి రక్షించే ఉద్దేశ్యంతో లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని డా. తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని అర్హత కలిగిన 143 పశువులకు టీకాలు వేసి, వ్యాధి నివారణపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే పశువులలో వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశువైద్య అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ప్రశాంత్ సిబ్బంది మనోజ్, గౌస్, కుమారస్వామి, సుల్తానా పాల్గొని టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వరాజయ్య ఉప సర్పంచ్ జంగ లావణ్యశ్రీను కార్యక్రమానికి సహకారం అందించారనీ అన్నారు. అలాగే గ్రామానికి చెందిన పలువురు పాడి రైతులు కూడా పాల్గొని తమ పశువులకు టీకాలు వేయించుకున్నారు. అధికారులు మాట్లాడుతూ, లంపి స్కిన్ వ్యాధి నివారణకు ప్రతి అర్హత కలిగిన పశువుకు తప్పనిసరిగా టీకా వేయించుకోవాలని, పశువుల ఆరోగ్య పరిరక్షణలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

గంటల ప్రాతిపదికన బోధించేందుకు దరఖాస్తులు చేసుకోవాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6, 7, 8 తరగతులకు సాంఘిక శాస్త్రం (సోషల్ స్టడీస్) బోధించేందుకు గంటల ప్రాతిపదికన ఒక ఉపాధ్యాయ పోస్టు ఖాళీగా ఉన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి రవి తెలిపారు.అభ్యర్థులు డిగ్రీలో సాంఘిక శాస్త్రం సబ్జెక్ట్‌తో పాటు బి.ఎడ్. పూర్తి చేసి, టెట్ ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 12వ తేదీలోగా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.అభ్యర్థుల ఎంపిక డెమో బోధన ఆధారంగా నిర్వహించబడుతుందని, ఇందుకోసం ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే డెమో క్లాస్‌కు అభ్యర్థులు తప్పనిసరిగా హాజరు కావాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.

బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం

✸ఆపరేషన్ ముస్కాన్-12 లో భాగంగా
ఇటుక బట్టీలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్ట నిత్య నేరమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వి ఆర్ కె కాలేజ్ వద్ద ఇటుక బట్టీ ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న కార్మికుల పరిస్థితిని పరిశీలించి, బాలలను పనిలో నియమించారా లేదా అనే అంశంపై ప్రత్యేకంగా ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని అన్నారు. ప్రతి చిన్నారికి విద్య, ఆరోగ్యం, సురక్షిత బాల్యం రాజ్యాంగం కల్పించిన హక్కులని, వాటిని హరించే హక్కు ఎవరికీ లేదన్నారు. ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకుని చిన్నారులను పనిలో పెట్టుకోకూడదని అన్నారు.14 సంవత్సరాల లోపు పిల్లలను ఏ వాణిజ్య సంస్థలోనైనా, హోటళ్లు, టీ దుకాణాలు, గ్యారేజీలు, వర్క్‌షాప్‌లు, ఇటుక బట్టీలు, పరిశ్రమలు, గృహ సేవలు లేదా ఇతర ఉపాధి రంగాల్లో పనిలో పెట్టుకోవడం పూర్తిగా నిషేధించబడిందన్నారు.ఆపరేషన్ ముస్కాన్-12ద్వారా బాలకార్మికులు, వీధి బాలలు, తప్పిపోయిన చిన్నారులు, బలవంతపు



శ్రమకు గురవుతున్న పిల్లలను గుర్తించి రక్షించడం, వారికి విద్య, వైద్యం, పునరావాసం కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యాశాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఎక్కడైనా బాలకార్మికులు పనిచేస్తున్నట్లు గమనించినా, బలవంతపు శ్రమకు గురవుతున్న చిన్నారుల గురించి సమాచారం తెలిసినా వెంటనే డయల్-100 లేదా చైల్డ్ హెల్ప్‌లైన్-1098 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అనిల్ కదం , డి సి పి ఓ సురేష్, ఎస్.ఐ కుమారస్వామి, సంబంధిత శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం...

❖అదమరిస్తే అనంత లోకాలకే .....
❖తుంగుర్ కండ్లపల్లి బ్రిడ్జి వద్ద పొంచి ఉన్న మృత్యువు!
❖సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు ..
❖ప్రమాదం జరిగాకే స్పందిస్తారా?
❖రాత్రి వేళల్లో ప్రయాణించాలంటే వణికిపోతున్న వాహనదారులు ..
ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు డిమాండ్.





పగటిపూట స్థానికులకు దారి తెలుసు కాబట్టి ఎలాగోలా తప్పించుకుంటున్నారు కానీ, రాత్రి వేళల్లో ఈ దారి గుండా ప్రయాణించాలంటే వాహనదారులు వణికిపోతున్నారు.ముఖ్యంగా కొత్తగా వచ్చే వారికి, రహదారిపై అవగాహన లేని వారికి చీకట్లో ఏ కొద్దిగా వాహనం నియంత్రణ తప్పినా బ్రిడ్జి పక్కనే ఉన్న లోతైన వాగులో పడిపోవడం ఖాయం.అసలే రక్షణ గోడ లేదు, దానికి తోడు పక్కనే లోతైన వాగు ప్రవహిస్తూ ఉండటంతో ఇక్కడ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

పట్టించుకోని అధికారులు.. ప్రజల ఆగ్రహం

బ్రిడ్జి వద్ద పొంచి ఉన్న ఈ భయానక ప్రమాదాన్ని గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు.“అసలు ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే గానీ అధికారులు స్పందించరా?“ అని తుంగుర్, కండ్లపల్లి గ్రామాల ప్రజలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు.ప్రమాదం జరిగి ప్రాణాలు పోయాక వచ్చి రక్షణ చర్యలు చేపడితే ఏం లాభం ఉంటుందని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ప్రమాదం జరగకముందే బ్రిడ్జికి, రోడ్డుకు ఆనుకుని వాగుపై సపోర్ట్ వాల్ (రక్షణ గోడ) లేదా సిమెంట్ దిమ్మలను ఏర్పాటు చేసి వాహనదారుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని రెండు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

కండ్లపల్లి గ్రామస్తుల ఆవేదన

గతంలో వరదలకు బ్రిడ్జి అప్రోచ్ మట్టి కొట్టుకుపోయి అక్కడ పెద్ద గోయ్యి ఏర్పడింది. ప్రమాద తీవ్రతను గమనించి ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న ఆటో మరియు కొందరం కలిసి సొంతంగా మట్టి పోసి ఆ గొయ్యిని పూడ్చి తాత్కాలికంగా దారి చేసుకున్నామని తెలుపుతున్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి గానీ,ఇక్కడ ఎలాంటి మరమ్మతులు చేయలేదు.బ్రిడ్జి గుండా ప్రయాణించడం రోజురోజుకూ చాలా ప్రమాదకరంగా మారుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించాలంటే ప్రాణాలు పోయినంత భయమేస్తోంది. అని తెలుపుతున్నారు.



బ్రిడ్జి రోడ్డుకు మధ్య లో వాగు ప్రక్కన రక్షణ గోడలు ఏర్పరచి శాశ్వత పరిష్కారం చూపాలి. రాత్రి వేళలో ఈ దారి గుండా ప్రయాణం ప్రమాదకరం.ఎటువంటి ప్రాణనష్టం జరగకముందే అధికారులు స్పందించి వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలి.

-ఉయ్యాల రాజశేఖర్.తుంగూరు యువకుడు (వార్డ్ మెంబర్)



బ్రిడ్జి నిర్మాణంతో గ్రామానికి రావణ సౌకర్యం మెరుగుపడింది కానీ వరదల వలన రోడ్డు కొట్టుకుపోవడంతో సమస్య మొదటికి వచ్చింది ప్రమాదకరంగా మారిన ఈ రహదారికి శాశ్వత పరిష్కారం చూపి సమస్యను పరిష్కరించగలరు.

-గంగదారి అంజన్న, కండ్లపల్లి గ్రామస్తుడు.

బీర్‌పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో తుంగుర్ మరియు కండ్లపల్లి గ్రామాల మధ్యన ఉన్న బ్రిడ్జి వద్ద ప్రస్తుతం అత్యంత ప్రమాదకర పరిస్థితి నెలకొంది.అది నిత్యం వాహనాలు రాకపోకలు సాగించే రహదారి.కానీ అక్కడ ప్రయాణించాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సిందే. ఏ మాత్రం అదమరిచినా, కాస్త కళ్ళు మూసి తెరిచినా అనంత లోకాలకు వెళ్లాల్సిందేనని స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.తుంగుర్ గ్రామం నుండి కండ్లపల్లి, రంగసాగర్ మరియు రాయికల్ మండలానికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఈ దారి గుండా నిత్యం ప్రయాణాలు సాగుతుంటాయి.

వరదలు తెచ్చిన ఆపద ..
తాత్కాలిక ముసుగులో శాశ్వత నిర్లక్ష్యం

దాదాపు మూడు సంవత్సరాల క్రితం వచ్చిన భారీ వరదల సమయంలో ఈ బ్రిడ్జి ముందర ఉన్న అప్రోచ్ రోడ్డు మట్టి పూర్తిగా కొట్టుకుపోయింది. బ్రిడ్జికి, రోడ్డుకు అనుసంధానంగా ఉన్న మట్టి కొట్టుకుపోవడంతో అప్పట్లో రవాణా సౌకర్యం నిలిచిపోయింది.అయితే, అధికారులు అప్పట్లో తాత్కాలికంగా మట్టి పోసి చేతులు దులుపుకున్నారు కానీ, బ్రిడ్జి రోడ్డుకు సపోర్టుగా ఉండాల్సిన ఎలాంటి శాశ్వత రక్షణ గోడను గానీ, దిమ్మలను గానీ ఏర్పాటు చేయలేదు. అప్పటి నుండి ఇప్పటివరకు ఆ బ్రిడ్జి రహదారి ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకుండా అలాగే ప్రమాదకరంగా దర్శనమిస్తోందనీ స్థానికులు తెలుపుతున్నారు.

చీకటి పడితే నరకప్రాయం ..

నాటిన మొక్కలు సంరక్షించాలి

డిఆర్‌డిఓ లక్ష్మీనారాయణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:నాటిన మొక్కలను సంరక్షించాలని డిఆర్ డిఓ లక్ష్మీనారాయణ ఆదేశించారు. బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. నాటిన మొక్కలు సంరక్షించబడే విధంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం మండల కేంద్రంలో క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించి జైభీమ్‌జిపై అవగాహన కల్పించారు. డిఆర్‌డిఓ వెంట ఏపీడి నరసింహులు, ఎంపీడీవో రాజేందర్, ఏపీవో అరుణ లతోపాటు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



మంథనిలో ఇష్టా రాజ్యాంగ మద్యం విక్రయాలు

పర్మిట్ రూములపైన పట్టింపు లేని అధికారులు
ప్రజారోగ్యంతో చెలగాటం అధికారుల తనిఖీలు కరువు

మంథని ప్రభాతవార్త:మంథని పట్టణంలో మద్యం షాపులు నిబంధనలను



ఉల్లంఘిం చి వ్యాపారం చేస్తున్న సంబంధిత ఎక్సైజ్ శాఖల అధికారులు పట్టింపుకోవ డంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రధాన రోడ్డుపై ఉన్న వైన్స్ తో పాటు ఇతర మద్యం దుకాణాల్లో పర్మిట్ రూమ్ పేరుతో అక్రమంగా స్నాక్స్ అమ్ముతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్ 1968 ప్రకారం మద్యం దుకాణంలో లోపల తాగడం ఆహారం అమ్మడం నిషేధం అయితే మంథని లోని పలు వైన్స్ లో మాత్రం పక్కనే టేబుల్స్ వేసి పకోడీలు, వేరుశనగ వంటి స్నాక్స్ విక్రయిస్తున్నారు. వంట చేసే ప్రదేశం అపరిశుభ్రంగా, నాణ్యతలేని నూనెతో నిండి ఉంది. ఇంకా దారుణం ఏమిటంటే షాపు వెనుక టాయిలెట్స్ లేకుండా ఖాళీ స్థలంలో మూత్రం పోయడం వైన్స్ లో క్లీనింగ్ లేకపోవడం వల్ల పక్కనే ప్లాస్టిక్ బాటిల్స్ పగిలిన బీర్ సీసాలు, కాగితాలతో చెత్తకుప్పలుగా పేరుకపోతున్న అధికారులు పట్టింపుకోవడం లేదు. దీంతో దుర్వాసన వల్ల దోమలు, ఈగలు పెరిగి మద్యం తాగుతున్న సమయంలో సేవిస్తున్న గ్లాస్ లో పడి అంటూ వ్యాధుల ప్రమాదం నెలకొంది. నిబంధనల ప్రకారం పర్మిట్ రూమ్ లేదా బార్ నిర్వహించాలంటే ఎక్సైజ్ శాఖ ఎఫ్ ఎల్ 2 లెసెన్స్ తప్పనిసరి కానీ మంథని లో నిర్వహించే వైన్స్ షాప్ లు మాత్రం నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూమ్ లు ఏర్పాటు చేసి కనీస ప్రమాణాలు పాటించకుండా అపరిశుభ్రంగా కంపు వాసనల మధ్య మద్యం ప్రియులకు ఆహార పదార్థాలు విక్రయిస్తున్న ఏ ఒక్క వైన్సు ను గానీ అందులో పర్మిట్ రూమ్ ను గానీ ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదు. రోజు వందల మంది మద్యం ప్రియులు అనేక సమస్యలు అపరిశుభ్రతల మధ్య మద్యం సేవించి అనారోగ్యం బారిన పడుకముందే సంబధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు అనుమతి లేని పర్మిట్ రూములను సీజ్ చేయాలని పర్మిట్ రూమ్ పేరుతో అక్రమంగా స్నాక్స్ అమ్ముతు ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా మంథనిలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న పర్మిట్ రూముల మీద సంబంధిత, ఫుడ్ సేఫ్టీ, ఎక్సైజ్ అధికారులు మూకుమ్మడిగా దాడులు నిర్వహించాలని నిబంధనలు ఉల్లంఘించిన షాపుల లైసెన్సులను రద్దు చేయాలని పరిసరాలను శుభ్రం చేయించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొరైంకల సురేష్ డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఇళ్లలో పారదర్శకతకు పెదపీట

కలెక్టర్ కోయ శ్రీహర్ష

గోదావరిఖని,ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఆన్‌లైన్ విధానంలోనే జరుగుతోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. అర్హులైన ఎల్1 జాబితాలో ఉన్న వారికే గృహాలు మంజూరు చేస్తామని, మంజూరు అనంతరం 45 రోజుల్లో నిర్మాణం ప్రారంభించని వారి కేటాయింపును రద్దు చేసి ఇతర అర్హులకు అవకాశం కల్పిస్తామని హెచ్చరించారు. ఎన్‌టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన రామగుండం నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సమావేశంలో అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఆన్‌లైన్‌లోనే మొత్తం ప్రక్రియప్రభుత్వానికి వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్ ఆధారంగా ఎల్1, ఎల్2, ఎల్3 కేటగిరీలుగా విభజించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎల్1లోని దరఖాస్తులను గెజిటెడ్ అధికారులు పరిశీలించిన అనంతరం జిల్లా స్థాయిలో ఆమోదం కోసం పంపిస్తారని, ఇన్‌చార్జి మంత్రి అనుమతి తర్వాతే గృహాల మంజూరు ఉత్తర్వులు జారీ అవుతాయని వివరించారు.449 మందికి మంజూరు.. నిర్మాణాలు మాత్రం నెమ్మదేరామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటివరకు 449 మంది ఎల్1 అర్హులకు ఇళ్లు మంజూరు చేసినప్పటికీ, కేవలం 184 మంది మాత్రమే నిర్మాణాలు ప్రారంభించారని తెలిపారు. ధర్మారం ప్రాంతంలో పనులు వేగంగా సాగుతున్నా, రామగుండంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, తహసీల్దార్ రవీందర్ రావు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వైయస్సార్ చిత్రపటానికి నివాళులు...

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కొరపల్లి గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరంనేని పరుశరామ్ రావు ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్



రెడ్డి 77 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నింపిన గొప్ప మహనీయుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న, గిరవేన శ్రీనివాస్ యాదవ్, దొగ్గల భాస్కర్, పింగిలి రాకేష్, పింగిలి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొడిగ శ్రీకాంత్,వైస్ ప్రెసిడెంట్ రాచపల్లి సాగర్, బిజిగిరి శ్రీకాంత్, కోరపల్లి మరియు వెంకటేశ్వర్ల పల్లి గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు, పోల్సాని సాగర్ రావుగారు ,కొండు బిక్షపతి, బండారి శ్రీధర్, పుల్లూరు రవి, మేకల కొమరయ్య,కనకం కుమార్, పుల్లూరు సంపత్, పుల్లూరి సమ్మయ్య, కుమార్, రామచంద్ర, సమ్మయ్య,మహేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

8వ వార్డులో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన ప్రణవ్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డులోని పంచముఖ హనుమాన్ టెంపుల్ ఏరియా 167 వ బూత్ లో ఓటర్ నమోదు



కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు పరిశీలించారు. వార్డు ప్రజలకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని బూతు ఏజెంట్లకు, కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్ పిడుగు భాగ్యక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మోలుగూరి సదయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, నాయకులు సాయిని రవి,ఏబూసి ఓదెలు, దేశిని కోటి, పొనగంటి మల్లయ్య, మొహమ్మద్ సజ్జు,గూడెపు సారంగపాణి, మడిపల్లి ఆశోక్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పత్తి పంట పై అవగాహన.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ హిమ్మత్ నగర్ గ్రామములో బుధవారం డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్..ఇండియా, నవ క్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో బిసిఐ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు సమగ్ర పోషక యాజమా న్యం,క్షేత్ర స్థాయి పురుగు,తెగుళ్ల ఉధృతిని నియంత్రించడం ,ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు తగ్గట్టుగా పత్తి పండించటం పై ప్రాజెక్ట్ అధికారులు మోహన్ ,సౌజన్య,కుమార్,అజయ్ లు అవగాహన కల్పించారు.అంతే కాకుండా గ్రిడ్ బేస్ ద్వారా సేకరించిన మట్టి పరీక్ష ఫలితాల గురించి గ్రామంలో భాస్వరం అధికంగా ఉందని, సేంద్రియ, కర్భనా స్థాయి తక్కువగా ఉందని ,పొటాషియం స్థాయి మధ్యస్థంగా ఉందని ,భాస్వర స్థాయి జీవన ఎరువులను వినియోగించాలని వివరించారు .సేంద్రియ ఎరువు లు వాడుతూ,అధిక దిగుబడి పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జడల శ్రీకాంత్,ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి తిరుపతి,రైతులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన

తిరుపతికమలాపూర్: ప్రభాత వార్త

.తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బత్తిని శ్రీరామాంజనేయులు అధ్యక్షతన కమలాపూర్ మండలంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అనుసరిస్తున్న విధానాలను ఆయన తప్పు బట్టారు. రేషనలైజేషన్ పేరుతో 27 వేల పాఠశాలలను 4 వేలకు కుదిం



చడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ అశాస్త్రీయ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు.సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు సర్వీస్ మొత్తంలో ఒక్క పదోన్నతి కూడా లేకుండా రిటైర్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయ పోస్టు సృష్టించి పదోన్నతులు కల్పించాలని కోరారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని అన్నారు .ఇప్పటికే 6 డిఏ లు పెండింగ్ లో ఉన్నాయని, మూడు సంవత్సరాలుగా పిఆర్సి ఫైలును ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందని విమర్శించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, సీనియర్ నాయకులు సూద రాజేందర్, కోల రాజమల్లు, బిల్లా సుబ్బారావు, పిల్లల జయప్రకాశ్, అంకతి సదానందం, గోవర్ధన్, ఉపేందర్ రెడ్డి, భోగ రమేష్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వైయస్సార్ 77వ,జయంతి వేడుకలు..

కమలాపూర్: ప్రభాత వార్త.

స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనిగరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ నాయకుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ పాఠశాలల్లో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దూడ శ్రీకాంత్ మాట్లాడుతూ వైయస్సార్ ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు, 108 సేవ వంటి సంక్షేమ పథకాలు నేటికీ పేదలకు అండగా ఉన్నాయని తెలిపారు. వైయస్సార్ ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు.అనంతరం 300 మంది విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండి రాకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కల్తీ నూనెలు, సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు.....

మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, బజ్జీ బండ్లు, తోపుడు బండ్ల నిర్వాహకులతో పాత మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి ముఖ్య అతిథిగా



పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార పదార్థాల తయారీలో ఎట్టి పరిస్థితుల్లోనూ కల్తీ నూనెలు లేదా పలుమార్లు వాడిన వంట నూనెను ఉపయోగించరాదని సూచించారు. పామాయిల్‌కు బదులుగా డబుల్ ఫిల్టర్ పల్లి నూనె లేదా సన్‌ఫ్లవర్ నూనె వంటి నాణ్యమైన వంట నూనెలను మాత్రమే వినియోగించాలని తెలిపారు.సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు. ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ కవర్లలో టిఫిన్లు ఇవ్వకూడదని, ఆకులు లేదా పర్యావరణహిత పాత్రల్లో మాత్రమే ఆహారాన్ని అందించాలని సూచించారు. టీ స్టాళ్లలో టీని గాజు లేదా స్టీల్ గ్లాసుల్లో మాత్రమే అందించాలని తెలిపారు.వారం రోజుల తర్వాత ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు లేదా ఇతర నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే రూ.1,000 నుంచి రూ.2,000 వరకు జరిమానా విధించడంతో పాటు నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా బజ్జీ బండ్లు, హోటళ్ల నిర్వాహకులు తప్పనిసరిగా చేతులకు గ్లౌజులు, తలకు హెడ్ క్యాప్, ముఖానికి మాస్క్ ధరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, సదానందం, హోటల్ యజమానులు, బజ్జీ బండ్ల నిర్వాహకులు, తోపుడు బండ్ల వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

స్పందన అనాధాశ్రమంలో ఘనంగా ఆల్ఫోర్స్

విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాధాశ్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ పట్టణం లోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాల విద్యార్థులు బుధవారం స్పందన అనాధాశ్రమాన్ని సందర్శించారు. పాఠశాల విద్యార్థులు తీసుకొచ్చిన బహుమతులు దుస్తులు అనాధ పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా స్పందన అనాధాశ్రమం నిర్వాహకులు వీరస్వామి మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్యార్థులు మా ఆశ్రమాన్ని సందర్శించి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆల్ ఫోర్స్ విద్యార్థులు ఇచ్చిన బహుమతులు దుస్తులు మా పిల్లలకు ఉపయోగపడతాయన్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



24వ వార్డులో ఎస్ఐఆర్ పై ప్రజలకు అవగాహన కల్పించిన రాజేష్ ఠాకూర్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులోని 175వ బూత్ పరిధిలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు రాజేష్ ఠాకూర్



ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాలను నింపుటపై ప్రజలకు అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగమైన ఎన్యూమరేషన్ ఫారాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని, అవసరమైన పత్రాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు సరిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు...

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గాంధీ చౌరస్తా వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుంకర రమేష్



మాట్లాడుతూ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసినటువంటి మహనీయులు, అధికారం వచ్చిన తర్వాత పేద ప్రజలకు అందే విధంగా అనేకమైనటువంటి సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి ప్రతి పేదవాడికి అందే విధంగా పేదవాడి గుండెల్లో నిలిచిపోయిన మహా నాయకుడు వైయస్ఆర్ అని కొనియాడారు. ఆయన మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని తెలియజేస్తూ రానున్న రోజుల్లో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త తన చూపిన దారిలో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ చంద రాజు, ఒగ్గు రమేష్, ఎగిత అశోక్, దిడ్డి రామ్మోహన్, పొనగంటి విష్ణు, కుతాడి తిరుపతి, యాట్ల సునీత అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి సూర్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి లింగంపల్లి లింగారావు, దొడ్డే శ్రీకాంత్, ఫిషర్ మేన్ పింగళి రాకేష్, ఎక్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యం డి సలీం, పొనగంటి మధు, పాత ప్రసాద్, ఎగ్గని శ్రీనివాస్, పిట్టల రమేష్, మిడిదొడ్డి శంకర్, గుర్రపు ప్రవీణ్, నాగేంద్ర, వినయ్ కుమార్, రాజు కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమించాలి.....

సిపిఎం జిల్లా అధ్యక్షుడు మిల్కూరి వాసుదేవ రెడ్డి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి ఐక్య ఉద్యమ పోరాటాలు నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. బుధవారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది.సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కూలీల పొట్ట గొట్టే వి బి జి రాంజీ పథకం రద్దు అయ్యే వరకు ఉద్యమించాలన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా చేసి కార్పొరేట్లకు అనుకూలమైన నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తును ప్రైవేటుపరం చేసే కుట్రలో భాగంగా మూడవ డిస్కం తెస్తున్నారని ముమ్మాటికి ఇది ప్రజా వ్యతిరేక చర్య అన్నారు. రైతు డిస్కం కు 35 వేల కోట్ల రూపాయలు విద్యుత్ బకాయిలు వేశారని, ప్రభుత్వ బిల్లింగ్ లకు, మిషన్ భగీరథ, సోలార్ కు, రైతులకు ఉచిత విద్యుత్ కోసం అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు.మూడో డిస్కం భవిష్యత్తులో పూర్తిగా ప్రైవేటు పరం చేసే ఆలోచనలతో తెస్తున్నారని, రైతులకు భవిష్యత్తులో ఉచిత విద్యుత్తు అందనీ ద్రాక్ష అవుతుందన్నారు.విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్తును ప్రైవేటుపరం కాకుండా ప్రభుత్వం ఆధీనంలో ఉండే విధంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతులకు నష్టం కలిగించే విధానాలను పాలకవర్గాలు విడనాడాలని, యూరియా యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 33 వారి వంగడాలను సన్న రకం కింద నోటిపై చేసి తీరా ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన తర్వాత కేవలం ఏడురకాల వారి వంగడాలు మాత్రమే పండించిన వారికి బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఏడు రకాల వరి వంగనాలు ప్రాసెసింగ్ లో అవినీతి అక్రమాలు పెద్ద ఎత్తున చోటు చేసుకుంటున్న సంబంధిత అధికారులు ఎంత మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య వైద్యం అందని ద్రాక్షలా మారుతున్నాయని, ప్రభుత్వాలు విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేసి అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ఆసుపత్రుల్లో అవసరమైన సౌకర్యాలు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. ఫలితంగా పేద ప్రజలు ప్రైవేట్ విద్యా సంస్థలు, కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తూ అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ వైద్య సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలి, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య, పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. విద్య, వైద్యం హక్కులుగా అమలు చేయాలని, వాటిని వ్యాపార వస్తువులుగా మార్చే విధానాలను విరమించుకోవాలన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పేదలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.ప్రైవేటు విద్యా, వైద్య సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం చేయాలన్నారు.జమ్మికుంట పట్టణంలోని పలు కాలనీలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వర్షాకాలం ప్రారంభమైన గత పాలకులు ఇచ్చిన హామీలు నెరవేరకపోగా నూతన పాలకవర్గం ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. నాయిని చెరువును మరో ట్యాంక్ బండ్ చేస్తామని గొప్పలు కొట్టిన పాలకులు అసంపూర్తిగా వదిలేసారని వెంటనే నిర్మాణం పూర్తి చేసి ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలన్నారు. లోతట్టు ప్రాంతమైహౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల దశాబ్దాల కన్నీటి కష్టాలు తీర్చాలన్నారుఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్, మండల కమిటీ సభ్యులు బాసిర సంపత్ రావు, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, రావుల ఓదెలు, క్రాంతి కుమార్, మధునయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల హామీలు గాలికొదిలి కౌలు రైతులను వ్యవసాయ కూలీలను మోసం చేస్తున్న ప్రభుత్వం...

చెల్పూరి రాము

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులు, వ్యవసాయ కూలీల జీవితాలను పూర్తిగా విస్మరించిందని సీపీఎం పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు కూడా15000 వేల రూపాయల భరోసా ఇస్తామని అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. మాటల్లో రైతు సంక్షేమం, చేతల్లో రైతు నిరక్ష్యమే ప్రభుత్వ విధానంగా మారిందని అన్నారు. వ్యవసాయానికి వెన్నెముకగా నిలిచిన కౌలు రైతులకు ఇప్పటికీ చట్టబద్ధమైన గుర్తింపు లేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. పంటలు నష్టపోయినా నష్టపరిహారం లేదు, బ్యాంకు రుణాలు లేవు, పంట బీమా అందదు, రైతు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కష్టాన్ని ఎన్నికల నినాదాలకే పరిమితం చేయడం దురదృష్టకరమని అన్నారు. వ్యవసాయ కూలీల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. పనిదినాలు తగ్గిపోవడం, పెరుగుతున్న ధరలు, కనీస వేతనాల అమలులో నిరక్ష్యం, ఉపాధి హామీ పనుల్లో జాప్యం వల్ల గ్రామీణ పేదలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడ్డారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా ప్రచారానికే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. రైతు, కూలీ సంక్షేమంపై స్పష్టమైన కార్యాచరణ లేకపోతే "ప్రజా ప్రభుత్వం" అనే మాట ప్రజలను మభ్యపెట్టే నినాదంగా మాత్రమే మిగిలిపోతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే కౌలు రైతులకు చట్టబద్ధమైన గుర్తింపు కల్పించి, రైతు భరోసా, పంట రుణాలు, పంట బీమా, పంట నష్టపరిహారం, అన్ని సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలను కచ్చితంగా అమలు చేసి, ఏడాది పొడవునా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రజల సమస్యలను విస్మరించి హామీలను అమలు చేయకపోతే గ్రామగ్రామాన ప్రజలను సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని రాము హెచ్చరించారు.



పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత.....

పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అవసరం.....

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్,కమిషనర్ మల్లికార్జున స్వామి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని తెలిపారు. పచ్చదనం పెంపొందించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని ప్రతి కౌన్సిలర్, ప్రతి కుటుంబం, ప్రతి మహిళ తమ ఇళ్ల పరిసరాల్లో తప్పనిసరిగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు."తల్లి జన్మనిస్తే.. మొక్కలు పునర్జన్మ ఇస్తాయి" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గృహాల ఆవరణల్లో అధిక సంఖ్యలో మొక్కలు నాటడంతో పాటు, అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాచర్ల రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సీఎల్ఆర్పీలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

